Rego No H/NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 5 3-76

మద్రాసులో ఆంధ్రుల అభిమాన
భోజన-వసతి గృహము
హోటల్
నవ యుగ
ఫోన్: 76164
1, బిషప్ అవెన్యూరోడ్డు, మైలాపూరు
మద్రాసు-600004
సౌకర్యాలలో నవీనత,
రుచుల నవ్యత మా ప్రత్యేకత

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెలూరు శ్రీరామమూర్తి సంచిక 10

రంగమహల్‌లో
అంతులేని కథ
రోజూ 3 ఆటలు
★
మార్చి 11, 12, 13, 14 తేదీలలో
4 మార్నింగ్ షోలు

CIRCUS on PARADE
రష్యన్ సర్కస్

(కలర్)

రాజ్యసభ అభ్యర్థులలో ముగ్గురు కొత్తవారు?

రంగా, రోడామిస్త్రీ, చంద్రరాజేశ్వరరావు పేర్లు వినవస్తున్నాయి!

మనరాష్ట్రం వరకు రాజ్యసభ ఎన్నికల లకు కోలాహలం కనపడదు. అమాటకొస్తే మిగతా రాష్ట్రాలలోకూడా-బహుశా ఒక్క గుజరాత్‌లో మినహాయించి-ఈసారి రాజ్యసభ సభ్యత్వం కోసం ఎగబడే స్వతంత్రులుండరు.

మొత్తం 69 మంది యీ సంవత్సరం రిటైరు అవుతారు. వీరిలో ముగ్గురు కేంద్ర మంత్రులు-ఓమ్ మెహతా, గుజ్రాల్, బిరల్‌గాడ్గిల్. మనరాష్ట్రంనుండి ఆరుగురు సభ్యులు రిటైరు అవుతారు.

అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి బి.వి. రాజు, మాజీమంత్రి వెనిగళ్ళ సత్యనారాయణ, కడెం నారాయణరెడ్డి, మాజీకేంద్ర మంత్రి, ప్రస్తుతం బోర్డ్సు కౌన్సిల్ అధ్యక్షుడు ఎమ్. ఆర్. కృష్ణ, కేంద్ర మంత్రి రఘురామయ్య సన్నిహితుడు కె. ఎల్. ఎన్. ప్రసాద్, ఫిల్మ్ మేగ్నెట్ కాట్రగడ్డ శ్రీనివాసరావు మనరాష్ట్రంనుండి రిటైరవుతున్న సభ్యులు. ఇందులో కృష్ణ ఒక్కరే రెండు పెర్యాలు, అంటే పుష్కరంగాలం, సభ్యులు.

అనాడు బి. బి. రాజు కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నిక కాలేదు. ప్రత్యేక తెలంగాణావాదుల ఫ్రంటు అనే డీలిలోవుండేవి; ఆ ఫ్రంట్ అభ్యర్థిగా- ఎన్నికయ్యారు. మొత్తం టి. పి. యస్. తో ఆయనకూడా కాంగ్రెసులో విలీనం అయారు. వెనిగళ్ళ అనాటి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి స్వంత అభ్యర్థి; ఆయన మంత్రిమండలిలో వెనిగళ్ళ ఆబ్కారీ మంత్రికూడా. విజయభాస్కరరెడ్డి, వెనిగళ్ళ ముఖ్యమంత్రికి రెండుచేతులుగావుండేవారు.

మరి నారాయణరెడ్డికూడా కాంగ్రెసు అభ్యర్థే. పోతే కె ఎల్. ఎన్. ప్రసాద్ స్వతంత్ర అభ్యర్థి. స్వంతబలంతో ఎన్నికయినవాడు. అనాడుకూడా రఘురామయ్య అసరా, ఆశీర్వచనబలం కనపడకుండా వుండివుంటాయి. కమ్యూనిస్టుపార్టీ అనాడు పెద్దసంఖ్యలోనే ఉండేవి. వారు కాట్రగడ్డ శ్రీనివాసరావు అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించారు. మిగతాది ధనబలంగానే గెలిచారు.

మాజీ కేంద్రమంత్రిగా, షెడ్యూల్డు కులాల అభ్యర్థిగా కృష్ణను అగ్రనాయకులే అభ్యర్థిగా నిర్ణయించారు. పెద్దపల్లినుండి కాంగ్రెసు అభ్యర్థిగా లోక్‌సభకు ఎన్నికటి పి. యస్. అభ్యర్థిచేతుల్లోడిపోయారు.

ఈనాడు రిటైరు అవుతున్న సభ్యుల రాజకీయచరిత్ర అది. అందరూ కాంగ్రెసు వారే యీనాడు; ఒక్క శ్రీనివాసరావు మాత్రం ఇండిపెండెంటుగానే ఉన్నాడు. మానసికంగా ఆయనా కాంగ్రెస్‌లోనే వున్నారు.

షెడ్యూలు ఎన్నికల కార్యక్రమం ప్రకటించడంతో ఎన్నికల సన్నాహం ప్రారంభమైంది కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు యీవారాంతంనుండి అభ్యర్థుల ఎంపిక ప్రారంభిస్తుంది; ఆంధ్రప్రదేశ్ వరకు ఏగొడవా లేకు ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు వీరమాచనేని ఒకసారి ఢిల్లీవెళ్ళి మంతనాలుచేసివచ్చారు కూడా

ముఖ్యమంత్రి తిరిగివచ్చాక పెదవి బిగించి కూర్చున్నాడు. ఆ పెదవిలో ఏమున్నదో మిగతా ఫ్లాష్‌లో స్వయం చెప్పాలే గాని పెదవివిప్పి మాట్లాడటంలేదు ఎందుకంటే ఇదివరకు మాట్లాడి వ్యతిరేకం చేసుకున్నాడు. కౌన్సిల్ అభ్యర్థుల విషయంలోనూ, రాజ్యసభ అభ్యర్థుల విషయంలోనూ అభిప్రాయాలు నిర్మొగమాటంగా చెప్పేసరికి ఢిల్లీలో వ్యతిరేకం అయింది. అందుకని మౌనం ఉత్తమం అని పూనుకున్నట్టుంది.

> **మా హైదరాబాదు విలేఖరి**

ఏమయినా ఎన్నికయే ఆరుగురు కాంగ్రెసు ముద్ర వున్నవారే అవుతారు అనేది నిస్సందేహం. ఎదిరించి నిలవడానికి కావల్సిన అంగబలం, ఆర్థిక బలంవున్న స్వతంత్ర అభ్యర్థులపేర్లు వినబడటంలేదు.

—తరువాత 12 వ పేజీలో



ఆహ్వానము

ఎంతో సమర్థవంతముగ నెల్లూరు జిల్లా పరిషత్ చైర్మన్‌గ వ్యవహరించిన

గౌరవనీయులు, ప్రియపాత్రులు

శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డిగారిని

తే 7—3—76 ది ఆదివారం ఉదయం 10 గంటలకు

నెల్లూరు శ్రీనివాసమహలులో

సన్మానించుటకు నెల్లూరు జిల్లా ప్రముఖులు నిశ్చయించినారు.

గౌరవనీయులు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీస్పీకరు

శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారు

సభకు అధ్యక్షత వహించెదరు

గౌరవనీయులు **శ్రీ L. లక్ష్మణదాసుగారు** (పంచాయతీశాఖామాత్యులు)

గౌరవనీయులు **శ్రీ D. మునుస్వామిగారు** (మత్స్యశాఖామాత్యులు

సభకు ముఖ్య అతిథులుగా విచ్చేయుదురు.

ప్రఖ్యాతసినీనటి **శ్రీమతి జమునారమణారావు** సభను అలంకరించి మొమెంటో అందజేసెదరు.

ఇదే మా ఆహ్వానముగా భావించి, తాము పై సభలో పాల్గొని, సభను జయప్రదముచేయ ప్రార్థన.

వేమారెడ్డి వెంకురెడ్డి Ex.M. L. A.
సన్మానసంఘ అధ్యక్షుడు.

కోసూరు గోవిందయ్య
అధ్యక్షులు

నెల్లూరు సబ్‌కోర్టులో
ఓ. యస్. నెం. 114 ఆఫ్ 75
శ్రీ వెంకట తిరుమల ఫైనాన్సు కార్పొరేషన్ —వాది,
బి. సుబ్బారాయుడు —ప్రతివాది.

ప్రతివాదియగు గుర్రం సుబ్బారాయుడు S/o రామచంద్రయ్య అనువారికి దావా నోటీసు:

ఈనెంబరున వాది ప్రతివాదివలన రావలసిన బాకీని రాబట్టుకొనుటకొరకు దావా చేయగా మీకు నోటీసు నిమిత్తము 2-4-76 తేదీకి వాయిదావేసినారు. నాటి దినం పురయం 11 గంటలకు స్వయముగా గాని వకీలుద్వారాగాని హాజరై అక్షేపణలు తెలుపుకోవలెను లేనియెడల మీవరోక్షమున విమర్శచేసి తీర్మానించబడునని తెల్పడమైనది.

—కె. ఎ. ఎస్. గుప్త వాదివకీలు.

నెల్లూరు మునిసిపాలిటి
ప్రకటన

1) నెల్లూరు పురజనులు నెల్లూరు మునిసిపాలిటీకి చెల్లించవలసిన ఆస్తి పన్నులు, వృత్తిపన్నులు, కొళాయిపన్నులు యింకా బాకాయిలు వున్నవి. సదరు పన్నులు వసూలు చేయుటకుగాను బిల్లుకలెక్టర్లు ఆయావార్డులలో తిరుగుచున్నారు కావున పురజనులు చెల్లించవలసిన పన్నులు తక్షణమే చెల్లించవలసినదిగా విజ్ఞప్తి చేయడమైనది.

2) కొళాయిపన్నులు 15-3-76 తేదిలోగా పూర్తిగాచెల్లించనియెడల 16-3-76 తేది నుండి కొళాయిపన్నులు బాకీవున్న యిండ్లకు నీటిసప్లయి ఆపివేయబడునని తెలియచేయడమైనది.

3) పురజనులకు సదుపాయము కలుగచేయుటకొరకు ఈ క్రింద వుదహరించిన స్థలములలో మరి 1976 లోని అన్ని ఆదివారములు అనగా 7-3-76, 14-3-77, 21-3-76 మరియు 28-3-76 తేదీలలో ఉదయం 9 గంటలనుండి 12 గంటలవరకు మరియు మధ్యాహ్నం 3 గంటలనుండు 4 గంటల వరకు సదరు వార్డు బిల్లుకలెక్టర్లు పన్నులకట్టుకొని రసీదులు యిచ్చుటకు సిద్ధముగాయున్నారు. కావున పురజనులు ఈ సదవకాశము వినియోగించుకొని పన్నులు చెల్లించవలసినదిగా కోరడమైనది.

వార్డు నెంబరు	బిల్లుకలెక్టరు వుండు స్థలము
1 నుండి 6 వరకు	ఆర్. ఎస్. ఆర్, మునిసిపల్ హైస్కూలు-స్టోన్‌హౌస్‌పేట
7 నుండి 9 వరకు	పి. యం ఆర్. మునిసిపల్ హైస్కూలు-రంగనాయకులపేట
10 నుండి 12 వరకు	మునిసిపల్ ఎలిమెంటరీస్కూలు - సంతపేట
13 నుండి 14 వరకు	కరూర్ వైశ్యా బ్యాంకు -కాపువీధి
15 వ వార్డు	మునిసిపల్ ఎలిమెంటరీస్కూలు - సుబేదారుపేట
16 వ వార్డు	మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలు - పొగతోట
17 వ వార్డు	పర్మనెంటు ఫండాఫీసు
18 వ వార్డు	మహబూబ్‌ఖాన్ పార్కు - బారకాసు
19, 21, 22 వార్డులు	పి. ఆర్. ఆర్. మునిసిపల్ హైస్కూలు - జండావీధి
20 వ వార్డు	జి. యస్. ఆర్ మునిసిపల్ హైస్కూలు - మూలపేట
23వ వార్డు	మునిసిపల్ ఎలిమెంటరీస్కూలు - కొండాయపాలెండొంక
24 వ వార్డు	బట్వాడిపాలెం రీడింగురూము - బట్వాడిపాలెం

పి. నాగేశ్వరరావు,
కమీషనరు మరియు ప్రత్యేకాధికారి.

మునిసిపల్ ఆఫీసు - నెల్లూరు - 1-3-76 తేది

నేపాల్, కాశ్మీర్, సిమ్లా, జయపూర్, ద్వారకలతోటి
సంపూర్ణ ఉత్తర భారత యాత్ర

70 రోజులు మంచి రుచిగల భోజనం పడక వసతులతోటి

16-5-76 తేది నుండి మా యాత్రా స్పెషల్ రైళ్ళు శుభముహూర్తమున నెల్లూరు నుండి బయలుదేరును.

భోజనంతోటి టిక్కెట్టు 1 కి	1st క్లాస్	రూ 2 300 లు
,, ,,	2nd క్లాస్ స్లీపర్	రూ 1 400 లు
,, ,,	2nd C T T	రూ 1 200 లు

కావలసినవారు వెంటనే 1-వ క్లాసుకు రూ 400 లు, 2-వ క్లాసుకు రూ 300 లు అడ్వాన్సు పంపి తమతమ సీటు రిజర్వు చేసికొనవచ్చును.

సంపూర్ణ ఉత్తర భారతదేశ యాత్రకు 40 రోజులకు డీలక్సు బస్సులుకూడా ఏర్పాటు చేసియున్నాము

—వివరములకు—

శ్రీ రామకృష్ణా యాత్రా స్పెషల్

7/21, గోపురంవీధి _ రంగనాయకులపేట
నెల్లూరు-524001.
ఫోన్ . 922

జమీన్ రైతు

శ్రీ నాళం పాల్గుణ శుద్ధ పవిత్ర
5-3-1976 శుక్రవారం

ఆస్పత్రులు–దాతలకు అవకాశం

ఎవరైనా ఎక్కువైనా రెండు లక్షల రూపాయలు విరాళమిస్తే, వారిపేరుతో ఆస్పత్రి పెట్టి, తానే నిర్వహించటానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి చెప్పారు. ఇది హర్షాభినందనీయమైన విషయం. దీనివల్ల రెండు ప్రయోజనాలు చేకూరుతాయి—కనీస వైద్యసౌకర్యంకూడా లేని గ్రామసీమలకు ఆధునిక వైద్య వసతి కలుగుతుంది. ధార్మికబుద్ధికలిగి తమసంపదను ఎట్లా సద్వినియోగపరచుకోవడమా అనే సందిగ్ధంలో వుండే సంపన్నులకు చక్కని అవకాశం లభిస్తుంది.

ఇందులో ప్రభుత్వం ఇంకొక వసతికూడా కల్పించినట్లు చెప్తున్నారు. అన్ని కోట్ల రెండు లక్షల రూపాయలు ఒక్కరుగా యివ్వగలిగినవారు లేకపోవచ్చు; అటువంటప్పుడు ఇద్దరు ముగ్గురు కలిసి యిచ్చినా, వారందరిపేరుతో ఆస్పత్రి నెలకొల్పటానికి ప్రభుత్వం సిద్ధంగా వుందట. దాతలైనవారికి, డబ్బు లిగిన వారికి స్వర్ణావకాశం ఇది!

విద్యావిషయంలో జరిగినంత అభివృద్ధి వైద్యసౌకర్యం విషయంలో జరగలేదు; జరగడంలేదు. హైస్కూలు, జూనియర్ కాలేజి కావాలని విరాళాలతో, విశాలమైన స్థలాలతో ముందుకువచ్చేవారే కనపడుతున్నారుకాని; హాస్పిటల్ కావాలి, దానికి నేను దానమిస్తాను అని అడిగేవాడు లేడు. బహుశా ప్రభుత్వం అటువంటి అవకాశం కల్పించకపోవడమే కారణం కావచ్చు. లేక స్కూలుకు చిన్న మొత్తంతో సరిపోయేది, హాస్పిటలుకు ఎక్కువ మొత్తం యివ్వవలసిరావడం మరొక కారణం కావచ్చు. కారణం ఏదైనా, వైద్యసౌకర్యం విషయంలో ఎంతోవెనుకబడిపోయాము. అలోటు తీరవలసివుంది. చదువు అవసరమైనదే; కాని అంతకంటే ముఖ్యమైంది ఆరోగ్యం. ఆరోగ్యమేమహాభాగ్యమని విద్యాలయాల్లో చిన్నప్పుడు నేర్చేపాఠం. కాని ఆ విషయంలోనే అశ్రద్ధజరుగుతున్నది. పల్లెటూళ్ళలోవుండే పేదవారికి, అందునా వెనుకబడిన ప్రాంతంలో మారుమూలవున్న గ్రామస్థుడికి జబ్బుచేస్తే దేవుడేగతి! చెయ్యిపట్టిచూచే వైద్యుడుండడు; మాత్రయిచ్చే డాక్టరు వుండడు మరీ ప్రసూతివిషయంలో పరిస్థితి ఘోరంగావుంది. అవసర వైద్య సహాయంలేక ఎంతోమంది తల్లులు ప్రాణాలు కోల్పోతున్నారు; నాటుమంత్రసానుల మోటువైద్యానికి బలిఅయిపోతున్నారు. ఇటువంటి అభాగ్యులకు సహాయం జరగాలి; మన స్వతంత్రము, మన ప్రధాని ఇరవైసూత్రాల ఫలితము వారి అనుభవానికి రావాలి.

ప్రభుత్వ ఆస్పత్రులున్నాయి; పంచాయితీరాజ్యం వచ్చినతర్వాత ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలుయా, సమితికి ఒకటి రెండు వెలిశాయి. ఒక్కోదానిలో ఒక రిద్దరు ఎం.బి., బి.ఎస్. డాక్టర్లు, తత్సంబంధ పరివారం, భవనాలు గివనాలు అన్నీవున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులలో కొరతలేనా ఒక్కటే తగినన్ని మందులుండవు, పరికరాలుండవు; డాక్టర్లకు విసుగు,రోగులకు విరక్తి. ప్రభుత్వ ఆస్పత్రులు, ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలన్నీ ఈ దుస్థితిలో వున్నాయి మరికొన్నిచోట్ల అయితే డాక్టర్లు కూడా వుండరు; ఆరోగ్యకేంద్రాలుండేచోట్ల తగిన వసతులుండవు కాబట్టి, చేసేపని వుండదు కాబట్టి చాలామంది డాక్టర్లు అక్కడకు పోరు. ముందు ఈ పరిస్థితి మారాలి. తాలూకా కేంద్రాలలోవున్న ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు సంపూర్ణమైన ఆస్పత్రులుగా రూపొందాలి. మందులు, ఇతర పరికరాలు, వసతులు అన్నీ సమకూర్చబడాలి. ప్రతి ఆస్పత్రిలో లేడీడాక్టరు ఒకరుండి తీరాలి. నెల్లూరుజిల్లాలో రాపూరు చాలా వెనుకబడిన ప్రదేశం. స్వర్గీయ ఏ సి సుబ్బారెడ్డిగారి పుణ్యాన ఆస్పత్రికి చక్కని భవనం ఏర్పడింది కాని లేడీడాక్టరు లేదు. కష్టమైన కాన్పుఅయితే ఇరవై నాలుగుమైళ్ళదూరానవున్న గూడూరుకు రావాలి. రాపూరు ఆస్పత్రిలో లేడీడాక్టరు లేనందువల్ల, ప్రసూతిసౌకర్యం లేనందువల్ల ఎంతోమంది గర్భిణులు ప్రాణాలు కోల్పోతున్నారని అప్పుడప్పుడూ వార్తలొస్తుంటాయి.

ప్రభుత్వ ఆస్పత్రుల ఈ దుస్థితిచూచే, కొత్త ఆస్పత్రులకు దాతలు ముందుకు రావడంలేదేమోననిపిస్తుంది. ప్రభుత్వం ముందు తమ ఆస్పత్రులను బాగుచేయగలిగితే; కొత్తవాటి నిర్వహణ బాధ్యత భరించగలిగితే రెండుమూడు గ్రామాలకొక (కనీసం ఫిర్కా ప్రాంతంలోనైనా) ఆస్పత్రి ఏర్పడేటట్లు, దాతలు ముందుకు రాగలరని, జిల్లాలో దాతలకు కరవు లేదని మేము అభిప్రాయపడుతున్నాము.

—

జనవాణి

కుటుంబ నియంత్రణ–పట్టి హరిక థేనా?

రోగికి మందు పనిచేసినట్లు, ఈదేశంలో చాలామందికి కుటుంబనియంత్రణం నచ్చడంలేదు ప్రభుత్వం ఎంత మొత్తుకొంటున్నా జనాభా పెరుగుదల వెర్రికో దగినంతగా అరికట్టబడడంలేదు. నారు పోసినవాడు నీరు పోయకపోడనే మెట్ట వేదాంతానికి కాలదోషం పట్టింది. కోడలు బిడ్డల్ని కంటానంటే తెలివైన అత్త వద్దంటుంది నేడు. దేశజనాభా ఉత్పత్తికి సమగ్రస్వరూపంగాదు. ఎందుచేతనంటే, పుట్టిన ప్రతివాడూ 20 ఏళ్ళ వయస్సు వచ్చేదాకా ఉత్పత్తికి ఉపక్రమించడు; తలనెరిసిన తర్వాత ఉత్పత్తి కార్యక్రమాల్లో పనిచేయలేడు. ఈ రెండు తరగతులవాళ్ళు సాధారణంగా ఉత్పత్తి పెంపుదలకు లవలేశమైనా వుపయోగపడకపోయినా, వారి పోషణార్థం జాతీయ సంపద చాలావరకు ఖర్చవుతూంది. అందుకే అత్యధిక జనాభాకల దేశాలలో దారిద్ర్యశాతం హెచ్చుగావుంది. జాతి జనాభాకు జాతీయ సంపదకు ప్రత్యక్ష సంబంధం వుంది.

మంత్రాలకు చింతకాయలురాలవు. హత్య మహాపాపమని అన్ని మతాలూ చెప్పినా, మతంపేరట గతంలో ఎన్ని హత్యలు జరగలేదు! హత్యను నివారించడానికి నీతిసూత్రాలు వల్లిస్తే ప్రయోజనం లేదు; హంతకుల్నిపట్టి చట్టరీత్యా శిక్షించడమే మార్గం.

ఉత్తమాటలు మానేసి నచ్చచెప్పి దేశాన్ని మరమ్మత్తు చెయ్యాలనే సూత్రానికి స్వస్తిచెప్పి, శాసనమూలంగా కుటుంబ నియంత్రణ పథకానికి ప్రాణంపోస్తేనే జనాభా పెరుగుదల తగ్గుతుంది,

సత్సంకల్పం, సాధన అభ్యుదయానికి సోపానాలు. సంకల్పసాధనకు గట్టిరూపాంతరమే శాసననిర్మాణం, అమలు. కాకపోతే కుటుంబ నియంత్రణంకూడా పట్టి హరికథ అయిపోతుంది!

గూడూరు —పి. వి. ప్రభాకరరావు

★

ఓటర్ల జాబితా సవరణ–టీచర్ల రెమ్యునరేషను

1975 జనవరిలో ఆత్మకూరు నియోజక వర్గపు ఓటర్ల జాబితా సవరించినందుగ్గాను టీచర్లకివ్వాల్సిన రెమ్యునరేషను 14 నెలలు దాటినా ఇవ్వకపోవడం శోచనీయం. కాగితాలు, కార్డ్సు తగినంతగా సరఫరా చేయకపోయినా, టీచర్లే భరించి, సెలవుల్లో కూడా ఇల్లిల్లూ తిరిగి సవరణలు జరిపారు.

లోగడ ఒకసారి ఈ విషయమై ఇదే శీర్షికలో వ్రాయగా, కలువాయిఫిర్కాలో కొద్దిమంది టీచర్లకు రెమ్యునరేషను ఇవ్వడం జరిగింది. మరి ఇతరుల సంగతేమిటి? వారేంపాపం చేశారు? తాసిల్దారు నుండి కలెక్టరుదాక ఈ విషయం తెలియచేసుకొన్న ఫలితం శూన్యం.

ఎమర్జెన్సీలోకూడా ఇంత ఘోరమా? ఇంతజాప్యమా?

బిల్లుపాడు —ఎం. శ్రీనివాసరావు

★

రోడ్ల దుస్థితి

నెల్లూరు రోడ్లకు ఇప్పుడిప్పుడే కాస్త మంచిరోజులొస్తున్నాయి – మునిసిపల్ స్పెషలాఫీసరు పుణ్యమాఅని! ఇంతకుమునుపు ఏరోడ్డు చూచినా గతుకులు, గుంటలుగా, దీనరదీనకగా వుంటుండేవి. ఇప్పుడు కొంచెంమెరుగు. దుమ్ముగిమ్ము వదలకపోయినా గుంటలు గోతులు అంతగా లేవు.

కాని అన్నిరోడ్లూ అట్లాలేవు. ఉదాహరణకు–సాత్ నేపనుకు ఉత్తరానవున్న రైల్వే క్రాసింగునుండి కృష్ణాపట్నంరోడ్డులో పి. డబ్ల్యు. డి. ఆఫీసుదాకావున్న ఒక ఫర్లాంగురోడ్డువుండే – దాన్ని రోడ్డు

—కారవ 7 వ పేజీలో

మేము - మీరు

ధన్యజీవి దేవులపల్లి!

కవిత్రయ జయంతులలో శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి ప్రసంగవ్యాసం (మార్చి 5) ఎంతో భావస్ఫోరకంగా, అర్థవంతంగావుంది. కవి హృదయానికి అక్షరరూపంగావున్న ఆ వ్యాసాన్ని ప్రచురించినందుకు మీకు మా ధన్యవాదాలు.

మానవత్వం మూర్తీభవించిన మహా మనిషి కృష్ణశాస్త్రి. ఈ నాడు ఆయన ఆయన గొంతు మూగవోయినా, మనస్సు మల్లెలమాలలనూగిస్తూనే ఉంది. ఆయన ధన్యజీవి. పుస్తకాల్లో ఏముంది, ప్రకృతిని పరిశీలించు–అన్న వర్డ్సువర్త్ మాటకు కృష్ణశాస్త్రిగారు ప్రాణప్రతిష్ఠ చేస్తున్నారు

'కవికి ఒకపార్టీ ఏమిటి? పార్టీకన్నా గొప్పవాడు కవి'–అన్నవాక్యాలు నిజంగా ఆణిముత్యాలు. రాజకీయపార్టీల వలయాల్లో బంధితులవుతున్న నిబద్ధకవులు గమనించవలసిన మాటావి.

బి కె. అగ్రహారం - కె గిరిజాకుమారి

పైడేరు వంతెన

పైడేరుమీద నిర్మించబడిన సేతువును గూర్చి వ్రాస్తూ (మార్చి 4) 'ఈ వంతెన వల్ల తురిమెర్లదూరం 7 మైళ్ళు తగ్గింది' అన్నారు. ఆ కాలవ తురిమెర్లకు పడమరగా తట్టున, ఊరికి వెలుపల ప్రవహిస్తూంది. ఊరికి అది పడమటి సరిహద్దు అందువల్ల

—కారవ 7 వ పేజీలో

ప్రపంచానికి నేడు కావలసింది ఒక నూత్న విప్లవం!

సోవియట్ యూనియన్ ఎటు పోతున్నది? అది ఒక నూత్న యుగారంభంలో నిల్చివున్నది. పాతపాఠాలు పనికిరావు. ఈ సంగతి తెలిసింది. కొత్తవి నేర్వాలి ఉన్నారు. ఈ విషమ పరిస్థితిలోనుంచి

□□ చుండి జగన్నాథం □□

సత్వరమే ఆసియ బయటపడుతుందని మా విశ్వాసం.

1917 లో సోవియట్ రాజ్యం వచ్చినందువల్ల, యూరప్‌ఖండానికి, ఆసియా ఖండానికి చాలామేలు కలిగింది. ఆఫ్రికాలో, లాటిన్ అమెరికాలో మున్ముందు రష్యా విప్లవసందేశ ప్రభావంద్వారా అనేక మార్పులు రావలసివున్నవి.

యూరప్‌లో కన్సర్వేటివ్ శక్తులు బలహీనమై, లేబర్‌శక్తులు బలపడినవి. అమెరికాలో కన్సర్వేటివ్ శక్తులు శ్రామికులకు రక్షణకల్పించి, నేటి కష్టజీవి రేపటి కాపిటలిస్టు కాగలిగిన స్థితి ఏర్పడింది. అందువలన, తమది పీపిల్స్ కాపిటలిజం అని అమెరికన్లు చెప్పుకుంటారు. యూరప్‌లో ఒకభాగాన శ్రామికశక్తులు బలపడి, ఇంపీరియలిజం నశ్యాగిల్లి-వర్గాల ప్రక్కన సోషలిజం, డెమోక్రసీ చక్కగా మేళవించి స్కాండినేవియాలో ఆదర్శ ప్రజాస్వామిక సోషలిజం ఏర్పడింది.

ఆసియాలో మనదేశంవంటి సీమలలో స్వరాజ్యం అంటే కర్షక కార్మిక రాజ్యమనే కేకలు బిగ్గరగా వినిపించినవి. మన దాస్య విమోచనోద్యమాలకు అవన్నె వచ్చింది.

కాని, సోషలిజం - ప్రజాస్వామికం రెండూ రష్యాలోనే దెబ్బతిన్నవి. లెనిన్ రెంటికీ ప్రతీక. స్టాలిన్ రెంటినీ రూపుమాపు చేసినాడు. దానివలన ప్రపంచానికి సోవియట్ యూనియన్ పోకడ ఆదర్శప్రాయం కాలేదు.

ఉదా: మనదేశమే తీసుకోండి. 1930-32, 1942 ఉద్యమాలలో, స్వతంత్ర భారతావని వచ్చిన తర్వాత 1948-52 భారతీయ కమ్యూనిస్టులు స్వాతంత్ర్య సమరానికి దూరమైపోయినారు. మొదటి చరిత్రాత్మక ఘట్టంలో మన జాతీయోద్యమం బూర్జువా ఉద్యమమనీ, మన జాతీయ పతాక బూర్జువా పతాక అనీ నిందించి, బొంబైలో బహిరంగంగా జాతీయపతాకను కాలికిందవేసి త్రొక్కడం జరిగింది. ఇందులో వారి చిత్తశుద్ధిని మేము శంకించడంలేదు. వాస్తవాన్ని తెలియజేస్తున్నాము. వారి

—కొరవ 10వ పేజీలో

ఉన్నమాట—

ఆచార్యరంగాకు అజ్ఞాతవాసంనుండి విముక్తి కల్గిస్తారా?

ఇందిరాగాంధీ నాయకత్వ కూడా మునల్లుకుపోయి, సంజయ్‌గాంధీ నాయకత్వానికి మన ముసలి కాంగ్రెస్ నాయకులు రెండు చేతులుజాపి స్వాగతం చెప్తున్నారా అన్నట్టున్న ఈ రోజుల్లో, రాజ్యసభ సభ్యత్వం కోసం ఢిల్లీకిపోయి నాయకులకు విన్నపాలు చేసుకునేవారిలో ఆచార్యరంగాగారిపేరు కూడా కనపడేటప్పటికి నాకు కొంత ఆశ్చర్యమే కలిగింది. ఆశ్చర్యంలో ఏమున్నది చెప్పండి? నెహ్రూ సహచరులైన వాళ్ళు, అంటే అంత వయస్సువున్న వాళ్ళు, ఒక్కసారి సంజయ్ పైపై అంటున్నపుడు, తాతా తల్లులతో పోల్చి సంజయ్ విశేషగుణాలను వేనోళ్ళ కొనియాడుతున్నపుడు, అష్టరాల్ సేవ, త్యాగము, అర్హత తప్ప, ఇంకేవిద్యలు తెలియని రంగాముఖం చూస్తే వాళ్లకూడా ఢిల్లీలో వుంటారా అని యథార్థ వాది ఆశ్చర్యానికి కారణం!

ఆంధ్రలోమా(కం)గ్రెసు సభ్యులు రిటైర్ అవుతున్నారు; అభ్యర్థుల ఎన్నిక ఇప్పుడు జరగాలి. అందువల్లనే ఢిల్లీలో సందడిగావుంది. ముఖ్యమంత్రి, పిసిసి ప్రెసిడెంటే కాకుండా, అభ్యర్థులు కాదలుచుకున్న వారందరు కూడా ఎగబడి వున్నారు. ప్రదానాలు, సిఫారసులు, విందులు, వినయార్థాలు అన్నీ విద్యలు జరుగుతున్నాయి. రిటైరౌతున్న అర్హులలో నలుగురు వచ్చి టిక్కెట్టు అడుగుతున్నట్టు ఆంధ్రపత్రిక విలేఖరి వ్రాస్తున్నారు. కె. ఎల్. ఎన్. ప్రసాద్, వెనిగళ్ళ సత్య

యదార్థవాది

నారాయణ, బి. నారాయణరెడ్డి, ఎం. ఆర్. కృష్ణగారలకు ఆ నల్గురు. ఆ తక్కిన యిద్దరెవరో కాని – వాళ్ళుమాత్రం అడక్కుండా వూరుకుంటారా? ఈ పాతవాళ్ళుకాక కొత్తగా ఆచార్యరంగా, రోడామిస్త్రీ, యశోదారెడ్డి వగైరా ఏడెనిమిదిమంది పేర్లు కూడా యిస్తున్నారు ఆ విలేఖరి. ఇందులో ఎవరి అదృష్టం పండుతుందో, ఎవరి దురదృష్టం కాలుతుందో నామినేషన్ల ఉపసంహరణల తరుణం అయిపోయిన తర్వాతగాని తెలియదు.

అభ్యర్థుల నిర్ణయం అర్థ శతాబ్ది

—కొరవ 8వ పేజీలో



ఆత్మకూరు సమితి మాజీ అధ్యక్షుడు

శ్రీ సి. వి. కృష్ణారెడ్డిగారి

చిత్రపటావిష్కరణము, సన్మానము

ఆహ్వానము

తే 12-3-76 ది సాయంత్రం 4 గంటలకు

సమితి కార్యాలయంలో

శ్రీ సి. వి. కృష్ణారెడ్డిగారి చిత్రపటాన్ని

శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు

ఆవిష్కరించెదరు

మైనర్ ఇరిగేషన్ శాఖామాత్యులు

శ్రీ ఆనం వెంకటరెడ్డిగారు

అధ్యక్షత వహించెదరు.

ఆ రాత్రి 8 గంటలకు సత్రంవద్ద కృష్ణారెడ్డిగారికి గొప్ప సన్మానసభ జరుగును. ఎల్లరూ విచ్చేయ ప్రార్థన.

కె. ఎ. రమణారెడ్డి
ఆహ్వానసంఘ కార్యదర్శి.

కె. శ్రీహరినాయుడు M.L.A.,
ఆహ్వానసంఘ అధ్యక్షుడు.

"మా చిన్న పిల్ల చలాకీగా, ఆరోగ్యంగా, చురుగ్గా పెరగాలని నాకోరిక. అందుకే నేను రోజూ ఆమెకు బోర్నవిటా ఇస్తాను."

OBM-5800 TL



"ఇప్పుడు ఆమెకు తగ్గట్టుగా ఉండేందుకు నాకూ బోర్నవిటా అవుసరం"

"...మా మొత్తం కుటుంబం బోర్నవిటా త్రాగుతోంది. నాకిష్టం అదే కావాలి అంటాడు. ఎందువలనంటే, దానిలో మాల్టు, పాలు, గ్లూకోస్ మరియు పంచదార ఉండటమే కాకుండా, బోర్నవిటా సమృద్ధమైన కోకో కలిగియున్నది. అయినా అంటారు అత్యంత శక్తిదాయకమైన ఆహారం కావలసినది కోకో అని. బోర్నవిటా ఏ ఇతర ఆహార పానీయముకన్నా అధికంగా కోకో కలిగియున్నది. బోర్నవిటాలోని కోకో దానిని మరింత రుచికరం చేస్తుంది. మా చిన్న పిల్లకు అదంటే ఎంతో ఇష్టం—నాకు తెలుసు అది ఆమె యొక్క కండరాలు, ఎముకలు మరియు మెదడు పెరుగుదలకు అవసరమై, అమూల్యమైన పోషకతత్వమంతా ఆమెకు చేకూరుస్తోంది. ఇంతేకాక బోర్నవిటా ఏ ఇతర ఆహార పానీయములకన్నా ఎంతో పొదుపైనది కూడా. నేను కప్పుకు 2 చెంచాలు వేస్తాను (మిగతా ఆహారపానీయాలలో లాగా). కాని నా బోర్నవిటా డబ్బా చాలా ఎక్కువ రోజులు వస్తుంది. వాడి చూడండి, మీకే తెలుస్తుంది."



క్యాడ్‌బరీస్
బోర్న్‌విటా
శక్తి ఉత్సాహం మరియు రుచికోసం ఆదర్శమైన ఆహార పానీయం

ప్రతి డబ్బాకు అధికమైన కప్పులు, ప్రతి కప్పులో అధికమైన రుచి!

క్రొత్త వరిరకం 'కణ్ణగి'



విరగపండివున్న కణ్ణగి వరిచేను

- 105 రోజులలో కోతకు వచ్చింది-
- ఎకరాకు 61 క్వింటాలులపంటు నిచ్చింది!

ననుసరించి ఇంతకంటే ఎక్కువ లాభదాయకమైన వరిరకములను పండించవలసిన అవసరం ఏర్పడింది. ఉదాహరణకు ఒకే నేలలో అనేక పంటలు పండించే పద్ధతి ద్వారాను, నేలలో నేరుగా బిత్తనములను నాటి తక్కువ పెట్టుబడితో మంచి వరిపంటను పండించే అవకాశము కలిగిన ఈ తరుణములో రైతులు ఎక్కువగా శీఘ్రముగా కోతకువచ్చి, ఎక్కువ పంటనిచ్చే వరిరకములను ఎన్నుకొనుటకు ముందుకు వస్తున్నారు.

తక్కువ వ్యవధిలో కోతకువచ్చే వరిరకములు తక్కువ పంటనిస్తాయనే అపోహను పద్మ, కావేరి, బాల, రత్న మొదలైన కొత్త వరిరకములు తొలగించాయి. గడచిన 6 సంవత్సరములుగా ఈ కొత్త వరిరకములను రైతులు విస్తృతప్రాంతములలో పండించుతున్నా వరిని పండించే ఏ ప్రాంతానికానీ ప్రముఖంగా కోతకువచ్చే ఏరకము వరి అనువైనదో ఇదమిత్థముగా చెప్పండలేదు.

అయితే, ఇటీవల న్యూఢిల్లీలోని భారత వ్యవసాయ వరిశోధనా సంస్థ రూపొందించిన పూసా-2-51 అనే వరిరకము తక్కువ వ్యవధిలో కోతకువచ్చి, మంచి పంట దిగుబడినిచ్చి, వివిధ వ్యవసాయ-వాతావరణ పరిస్థితులకు తట్టుకొని మంచి పంటనిస్తుందని తేలింది. ఈ రకం ఐ ఆర్. - 8×టి కె ఎమ్. 6 రకములను కలిపి రూపొందించిన కొత్త వరిరకము. దీనిని వాతావరణ పరిస్థితులలో ఎంతో వైవిధ్యమువున్న ఢిల్లీ, అడుదురై (తమిళనాడు) లలో విజయవంతముగా పండించి ఆయా పరీక్షలకు ఈరకం తట్టుకొని మంచి పంటనిచ్చినట్లు శాస్త్రజ్ఞులు నిర్ణయించారు.

అఖిలభారత సమన్వయాధ్యయన వరి పరీక్షా ప్రణాళికలో 1968 నుండి ఈ రకమును దేశములోని వివిధ ప్రాంతములలో పండించి పరీక్షించడం జరిగింది. 1975 ఏప్రిల్ నెలలో నిర్వహింపబడిన 'రైస్ వర్క్‌షాప్' సమావేశములో కొత్త రకముల విడుదల కమిటీవారు ఈ రకం వరిని తమిళనాడు, పశ్చిమబెంగాల్, ఒరిస్సా, హర్యానా మరియు ఈశాన్య ప్రాంత రాష్ట్రములలో పండించుటకు విడుదల చేయవచ్చునని 1975 జూన్ 16వ తేదీన సిఫార్సుచేశారు. ఈనాడు ఈ కొత్త రకమును లక్షల కొలది రైతులు పండించుటయేకాక, వారు ఇది మంచి లాభము నివ్వగలదని తమ స్వంత అనుభవము ద్వారా తెలుసుకోగలిగారు.

కణ్ణగి వరియొక్క లక్షణములు

ఈ వరియొక్క పొట్టిగా, గటిగా వుండే వరిఆకులను కలిగి ఒకే పర్యాయము పుష్కలముగా పిలకలు పెట్టి అన్ని మొక్కలూ ఒకే పర్యాయము పూతకు వస్తాయి. ఈ వరి మొక్క ఆకులు ఇతర రకములతో పోల్చినప్పుడు ఆలస్యముగా పండే స్వభావము కలది. అంతేకాక, సూర్యరశ్మి, ఉష్ణోగ్రతల ప్రభావమునకు అంతలోనుకావు. ఈ వరిమొక్కలు పుష్కలముగా పిలకలనుపెట్టి, మంచి వెన్నులు వేస్తాయి. వారుమొక్కాంబలిష్టముగా శక్తివంతముగా పెరుగుతాయి.

పంట కోతకువచ్చే వ్యవధి

శీఘ్రముగా కోతకువచ్చే వరిరకములలో 'బాల' రకముతో ఈ వరిరకమును పోల్చవచ్చును. ఇది 95 నుండి 107 రోజులలో కోతకు వస్తుంది. ఎంతో తేడావున్న వ్యవసాయ వాతావరణ పరిస్థితులు కలిగిన వేరు వేరు ప్రాంతములలోకూడా ఈ వ్యవధిలోనే, పంట కోతకువచ్చుట ఈ 'కణ్ణగి' వరిరకపు ప్రత్యేకత.

ఆలస్యముగా ఈ వరినారును నాటి పరీక్షించగా సెప్టెంబరు నెలలో నాటిన వరినారుకూడా 90 రోజులలో కోతకువచ్చి శీతాకాలపు ప్రతికూల పరిస్థితులకు లోనుకాకుండా పంటచేతికి అందింది. 'రబీమిగ్' వద్ధతిలో వ్యవసాయము చేసే అన్నిపంటి ప్రాంతములలోకూడా సముద్ర మట్టమునకు 2 500 అ॥ ఎత్తున వుండే కొండప్రాంతములలోకూడా ఈ బిత్తనమును నేరుగా దిల్లి మంచిపంట పండించవచ్చునని నిరూపింపబడింది. అంతేకాక, 10° సె॥ ఉష్ణోగ్రతవుండే ప్రాంతములలోకూడా ఈ రకం మంచి పంటనిచ్చినట్లు తేలింది. ఇదే విధముగా అనేక రాష్ట్రములలో వివిధ వ్యవసాయ-వాతావరణ పరిస్థితులకు తట్టుకొని, ఈ వరిరకం మంచిపంటల నిస్తూన్నట్లు తెలుస్తుంది.


కాలవసిను ఆలస్యముగా అందే డెల్టా ప్రాంతములలో తక్కువ వ్యవధిలో కోతకువచ్చే ఈ 'కణ్ణగి' రకమును ఉపయోగించి తమిళనాడులోని తంజావూరు డెల్టా రైతులు మంచిలాభమును పొందారు. జూన్-జూలై మాసములలో బిత్తనములను చల్లి లేక నాటి ఆపంటను అక్టోబరు-నవంబరు మాసములలో తరిసే భారీ వర్షములకు లోనుకాకుండా పంటను కోసుకొనవచ్చును. సుమారు 105 రోజులలో చేతికి అందే ఈ పంట రైతులకు లాభదాయకమనే చెప్పాలి.


తమిళనాడులోని కుంభకోణంతాలూకాలో 'విష్ణుపేట' అనే గ్రామంలో శ్రీ వి మత్తు స్వామిపిళ్ళై అనే రైతు ఎకరాకు 61 క్వింటాలుల 'కణ్ణగి' వరిపంటను పండించగలి

—కొరవ 10 వ పేజీలో

ఇంటింటా నమ్మకము పెట్టిన పేరు -
గోద్రెజ్







స్టాకిస్టులు:
పి. ఓబుల్ రెడ్డి
అండ్ సన్స్

1943 MORE THAN 26 YEARS OF SINCERE SERVICE 1976

విజయవాడ
గుంటూరు
ఒంగోలు
నెల్లూరు
తిరుపతి

సీళ్లులేవని 17 వేలు అపరాధం: రైతు కంటనీరు!

విద్యుత్ శాఖ రైతులను హింసపెట్టేస్తున్నది!

విద్యుచ్ఛక్తి శాఖ వారివల్ల వినియోగదార్లకు కలగుతున్న బాధలు, జరుగుతున్న అన్యాయాలను గూర్చి ప్రతివారం ఏదో ఒకటి వ్రాయవలసివస్తుంటుంది. మొదటి సంగతి సక్రమమైన సరఫరాకు వినియోగదార్లకు విశ్వాసమే వుండదు; కాని కనీస వినియోగానికి మాత్రం వినియోగదారు ఎక్స్‌సిడీ బోర్డుకు వూచీ యిచ్చితీరాలి! మినిమంకంటే తక్కువ కాలిస్తే, వూచీ మొత్తం చెల్లించితీరాలి! ఇరవైనాలుగు గంటలు సరఫరాలేని రోజులు ఎన్నోవుంటాయి. నగంరోజులూడా సరఫరా యివ్వని రోజులుంటాయి. ఎక్కడైనా లైన్‌మ్యాన్ ఫార్మరో చెడిపోతేకాసుకొని, బాగుచేసి, సరఫరా యిచ్చేసరికి రెండుమూడురోజులు పడుతుంది. ఈ విధంగా సరఫరా లేని రోజుల్లో వినియోగదారు ఏమి కాలుస్తాడు? మినిమం గ్యారంటీని ఏమి పూర్తిచేయగలుగుతాడు? ఈ తప్పు ఎవరిది? విద్యుచ్ఛక్తి శాఖవారి తప్పుకుకూడా వినియోగదారు అపరాధం చెల్లించుకోవాల్నా? ఈ అన్యాయాన్ని గూర్చి, అక్రమాన్ని గూర్చి గట్టిగా అడిగే ప్రజాప్రతినిధిలేడే? అందోళన చేసే ప్రజానాయకుడు లేడే? ఏమిటీ భయం? ఏమిటీ దాస్యప్రవృత్తి?

ఎక్స్‌ఈ శాఖ ఏపనిచేసినాసామాన్యంగా వుండదు, సరసంగా వుండదు; ప్రజాస్వామ్య సూత్రానుగుణంగా వుండదు; నిరంకుశత్వం మరీ విజృంభించి అయిపో యిందా అనిపిస్తుంది. పాత సంగతులు పోసీండి; కొత్తసంగతులలో ఒకటి- బుద్ధి ప్రాంతపు విద్యుత్ వినియోగదారైన ఒక రైతు బావినుండినాలుగుమాట అటాబిలో వుండేవి మాటలకావు; ప్రతిఅక్షరం కంటి బిందువుగా కనపడుతుంది.

> ముఖ్యమంత్రి 14 తేది రావచ్చు- బాధలు నివేదించండి సహాయం పొందండి!

"నేను 1968 లో 10 హెచ్. పి. మోటారు పెట్టుకొని, దానిక్రింద 2-50 ఎకరాల మాగాణి, ఒక ఎకరా తోటపైరు పెట్టుకుంటున్నాను. ప్రతినెలా సకాలంలో బిల్లు చెల్లిస్తున్నాను. 1½ సంవత్సరంక్రితం మా హెల్పరు మనసులో ఏమోపెట్టుకొని సీళ్ళు తీసివేశాడట; మాసేద్యగాడు అడిగాడట. అది అవసరంలేదులే అంటూ వేరే సీళ్ళువేశాడట. నేనుఅక్కడుండేవాణ్ణికాదు. ఉద్యోగరీత్యా యితరబోట్ల వుండేవాణ్ణి. మోటారు, సీళ్ళు యివి గమనించే అవకాశంకూడా వాళ్ళకు వుండదు. నాకు తెలిసినతర్వాత నేను ఈ సంగతి రిపోర్టుచేసివుండవలసింది; రిపోర్టు చేయకపోవడం పొరపాటు. మా బుద్ధి ఎంతో మాటలసందర్భంలో ఈసంగతి ఒకసారి చెప్పానుకూడా. మొన్న జనవరి మూడవ వారంలో బిలిచెన్నూరాట వచ్చి తనిఖీచేసి సీళ్ళు సరిగాలేవని రూ 17000, అక్షరాలా వదిహేనువేల రూపాయలు, అపరాధం విధిస్తూ, నోటీసు యిచ్చారు; వెంటనే కనెక్షన్ వూడదెరికేశారు. ముందు ఆ మొత్తంలో మూడవ వంతు, అంటే మూడువేలు, చెల్లించి అప్పీలు చేసుకోవాలట; కనెక్షన్ తీసుకోవాట నాబోటి సామాన్యరైతుకు ఇది సాధ్యమా? విద్యుత్ సరఫరా లేకుండే పొలంలో వుండే పైరు ఏమికావాలి? మాబోటివారి గోడు ఎవరికి

—కొరవ 11 వ పేజీలో

మాటకచేరి

★★గోపి★★

★ పెన్నెలకంటివారి స్వీయచరిత్రను ఎందుకు ప్రచురించాము?

★★ కొందరు నెల్లూరి గొప్పవారు- రాబోయే కొత్త పాతశీర్షిక!

పెన్నెలకంటి సుబ్బారావు స్వీయచరిత్రానువాదం ఈవారంతో సమాప్తమవుతుంది. దాని తర్వాత స్వీయచరిత్రల ప్రాధాన్యం గుర్తెరిగిన ఏ కొద్దిమందో మిత్రులో, ఆ శీర్షికను అభిమానించే పాఠకుల సంఖ్య చాలా తక్కువగా వుందని తెలిసితెలిసీ దాన్ని ప్రచురించడానికి పూనుకొన్నామంటే, అందుకు కారణాలు లేకపోలేదు.

పెన్నెలకంటి సుబ్బారావు నెల్లూరీయుడుకాడం ప్రధానకారణమనుకోండి అదేగాక, తెగుతాడు గాసుకొన్న తొలి స్వీయచరిత్ర కావడం మరొక కారణం. అంతేకాదు 'కొందరు నెల్లూరి గొప్పవాళ్ళు'లో ఒక గొంచెకటగాడ్ని గారన్నట్లు-తెలుగువాళ్ళు గడపదాటడానికి గడబిడలాడే పిరికిసన్నాసని, తెగింపులేని నాడని అనిపించుకొన్నరోజుల్లో సుబ్బారావు జీవితచరిత్ర ఒక సాహస యాత్రావరిత్ర! రైతు గిట్టుబాటులేని కాలంలో ఒంగోలునుండి మంగుళూరుదాకా కొండలు కోనలు పడీపడీ చాలామంది ప్రయాణించి, ముక్కుమొహం తెలియని ప్రాంతాల్లో, వాళ్ళనేవాళ్ళులేనిదేశాల్లో



డాక్టరు అక్కిరాజు రమాపతిరావు

స్వశక్తికో ఉద్యోగం సంపాదించుకొని, స్వయంప్రతిభతో రాణించి, మైనారిటీ

—కొరవ 11వ పేజీలో

బాలాజీనగర్ దుర్గతి ఇంతేనా?

నెల్లూరుటవున్ తూర్పుగా విస్తరించింది -హరనాథపురమని, బాలాజీనగర్ అని, ఏ.సి.నగరనే నామధేయాలతో. టవున్‌లో చేరిన, టవున్‌వాసులు వుంటున్న ఈ ప్రాంతాలు నెల్లూరు బిట్ II పంచాయతీగా వుంటున్నాయి. ఈ బిట్ II పంచాయతీ పెద్దల్ని పాడవులు నెల్లూరుటవున్ కంటే పెద్దవిగా వుంటాయి. దక్షిణాన హరనాథపురం, ఉత్తరం వెంకటేశ్వరపురం ముప్పయ్ నలభై రూపాయలుండిన అంకణం ధర ఈ నాడు మూడు నాలుగొందలు. స్థలం విలువ పెరిగిందేకాని, వ్యవసాయం విలువ పెరగలేదు. 'బాలాజీనగర్' పేరుచెపితే చీ అనే రకంగావుంది. ఎన్ని వందలసార్లు పోయినా ఏ యిల్లు ఎక్కడైంది కనుక్కోవడం దుస్తరంగా వుంటుంది. పద్మవ్యూహ పరిజ్ఞానంగల వాడు ప్లానింగుచేసి కట్టిన నగరంగావుంది అది! రోడ్లులేవు, మురుగునీటి సౌకర్యం లేదు, తగినన్ని లైట్లు లేవు, వీధుల్ని చిమ్మడంలేదు, శుభ్రం చేయడంలేదు ఏమిలేదు. ఈ బాలాజీనగర్ కంటే నరకూరు- కృష్ణపట్నం రోడ్డవద్దవుండే ముగసిపాలిటీవారి చెత్తగుంటల ప్రదేశం ఎంతో శుభ్రంగా వుందా అనిపిస్తుంది. మరీ వర్షాకాలం బాలాజీనగర్‌లో అడుగు పెట్టలేము; మోకాటిలోతు దిగబడిపోతుంది. ముక్కులు మూసుకొనికాని నడవలేము బాలాజీనగర్ సర్కిల్స్‌లో పోతాలంటే విమానం బార్జీలడుగుతారా! పాపం అక్కడ కాపురాలుండేవారు ఎట్లూనారా అని జాలివేస్తుంది.


ఈ ప్రదేశాన్ని మునిసిపాలిటీలో కలుపుకోవాలనే ప్రతిపాదన ఒకటుందిందని, దానికి సమితి అంగీకారం లభించలేదని, అందువల్ల నిల్చిపోయిందని, చట్ట

-కొరవ 11వ పేజీలో

మా విలేఖరి

యఫ్. సి. ఏ. గోడవున్లు గీడవున్లు వున్న ప్రాంతంవరకువుంది. తూర్పుగా బరిబి పాళెంకూడా ఈ పంచాయతీలోదే. ఈ ప్రాంతాలన్నిటిలో టవున్‌కు అనుకొని వుండేవి హరనాథపురం, బాలాజీనగర్, ఏ.సి.నగర్‌లు. ఇవి ఏనాడో టవున్‌లో కలసిపోవలసినవి; ఎంతో అందంగా, పల్లెటూరు వాతావరణంతో అభివృద్ధి చెందవలసినవి. ఎందువల్లనో ఆ పంచాయతీలోనేపడి అణగారి పోతున్నాయి.

ఇందులో బాలాజీనగర్ స్థితి మరీ దుస్థరం. ఇండ్ల యజమానులుకాని, బాడుగదారులుకాని అందరూ నద్యోగులే, మధ్యతరగతివారే. కొద్దికొద్దిస్థలాలుకొనుక్కొని, దిన్నదిన్న యిండ్లు కట్టుకొని, కాపురాలు వుంటున్నారు. పూర్వం





జల్డిగ్రో

(ఆకు ఎరువు)

"JALDIGRO"

N. P. K. 20-35-14

And also 11 Minor Mycro

నెల్లూరు జిల్లాకు డీలర్లు

బాబా ఏజన్సీస్

నవాబుపేట – నెల్లూరు-2.

చిత్తూరుజిల్లా

కామధేను ఫర్టిలైజర్స్

తిరుపతి

Mfrs. JALDIGRO Co.,
Sole Agents for INDIA
S. V. S. GURUNATH
62-D Sarojani Road,
SECUNDERABAD-3.

Change of Name

I, Dr. N. Lazarus. Nagisetty, shall be henceforth known as Dr. Raju. Nagisetty.

Dr. Raju Nagisetty,
Door No. 312, Ward 16
Madhvapathivari
Agraharam, 3rd St,
NELLORE-1

హరికథలు, బుర్రకథలు

నవరసభరితముగా చెప్పబడును.

వలచోట్ల మన్ననలనుపొందిన

మధురగాయని

సువర్ణహస్త ఘంటాకంకణ

విద్వాంసురాలు

కుమారి టి. సి. లక్ష్మీరాజ్యం

భాగవతాణి

"తారా సిస్టర్స్"

శ్రీ కన్యకాపరమేశ్వరి హెంవుల్ ఎదురుగా

స్టోవ్‌హౌస్‌పేట – నెల్లూరు-2.

శ్రీ వెంకటేశ్వర

ఫైనాన్స్ కార్పొరేషన్

బుచ్చిరెడ్డిపాళెం - నెల్లూరుజిల్లా

26.2-76 తేది

23 వ డ్రా ఫలితములు

ఒక్కొక్కరికి రూ 216 ల వంతునమాత్రం

149 పి. రామచంద్రన్ – మద్రాసు

583 వై. వి కుమార్ – నెల్లూరు-2

705 కనుపూరు మస్తాన్‌రెడ్డి – రేబాల

507 సోలా రేవతి – నెల్లూరు-2

1089లోలా వెంకటసాయిప్రసాద్-నెల్లూరు

నెల్లూరు వుచ్చలు

విమర్శకుడు

మంత్రుల దండు

ఎంతమంది వస్తున్నారో ఏమో యింకా లెక్క తెలియలేదుకాని, 14 తేది నెల్లూరు మీద మంత్రుల దండు వాలేట్లే వుంది! ఆరోజు తమ సహచరుని కుమారుని పెండ్లి; అందువల్ల వీలునుబట్టి మంత్రివర్గమంతా నెల్లూరులో సమావేశం కావచ్చు!

ఇప్పటివరకు మంత్రి శ్రీ మునుస్వామి గారి కార్యక్రమం ఆదికార యుతంగా వచ్చింది. 14 తేది వుదయం నెల్లూరులో దిగుతారు; సాయంత్రం కావలికి పోయి తిరిగి వచ్చి రాత్రి తిరుమల ఎక్స్‌ప్రెస్ ఎక్కుతారు, విజయవాడకు.

పంచాయితీరాజ్ మంత్రి శ్రీ ఉదయలావు లక్ష్మణదాస్ 7 తేది వుదయం వస్తున్నారు; వి. డి. ఓ.లు వగైరాల సమావేశంలో పాల్గొంటారు; ఉ. 10 గంటలకు మేగోరె సన్మాన సభలో వుపన్యసిస్తారు; సాయంత్రం తిరుపతి చేరుకుంటారు.

ముఖ్యమంత్రికూడా– రైతుసభ

శ్రీ దువ్వూరు చంద్రశేఖరరెడ్డి కార్యదర్శిత్వంలో వుండే జిల్లా అగ్రికల్చరిస్ట్స్ అసోసియేషన్‌వారు 14 తేది ఉదయం 10 గంటలకు టవున్‌హాల్‌లో రైతుసభ ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యమంత్రి, రెవిన్యూ మంత్రి, వ్యవసాయ మంత్రి సభలోపాల్గొనగలమని మాటయిచ్చారట. రైతులు వీలివిగావచ్చి తమ సమస్యలు, బాధలు నివేదించుకోవలసిందిగా కోరుతున్నారు నిర్వాహకులు. ఆ సభకు విద్యుద్ధామంత్రి కూడా తీసుకరావడం అవసరంగా వుంటుంది.

ఇంకో సలహా: రైతుసంఘాల సంఖ్య ఎక్కువైపోతున్నది. అన్నికలసి ఒకరైతు సంఘంగా వుండడం, అది బలంగా వుండడం, కష్టసుఖాలు స్వయంగా అనుభవించే రైతు కార్యకర్తలతో అది కూడి వుండడం, రాజకీయవర్గాలకు అతీతంగా వుండడం అవసరం.

పట్టభద్రులస్థానం

శ్రీ సంజీవరెడ్డి విరామంలేకుండా తిరుగుతున్నాడు; ఒక్క ఓటరును తప్పించకుండా కలసుకొంటున్నాడు. ఇంత వుధృతంగా ఇంకే భర్తీ రంగంలో కనుపించడంలేదు. సంజీవరెడ్డి అభ్యర్థిత్వాన్ని మేగోరె వర్గంకూడా బలపరచడంవిశేషం. మొన్న బుచ్చిప్రాంతం పోయినపుడు శ్రీ మేనకూరు బాలకృష్ణారెడ్డి వగైరాలు కూడా ఆయనతోబాటు తిరిగారట. ఈ సయోధ్యత శాశ్వతమైతే బాగుంటుంది.

ఈశ్వరరెడ్డిగారు తాను రంగంలో వున్నానని ప్రకటించాడు. రంగంలో వున్నదినిజమే; కాని అది ఇంకొకందుకులే అని కొందరువిషయజ్ఞులమాట మనకెందుకొదిన గొడవ. వై. సి. రంగారెడ్డి గారి పోటి వున్నదన్నారు. ఎన్యూమరేషన్‌లో కాని, ప్రచారంలోకాని ఎక్కడా అలికిడే లేదు. ఇంకా వ్యవధి వుందిగదా!

పట్టభద్రుల స్థానం ప్రమాదకరమైందే. ప్రజల రాజకీయవాదియైన సంజీవరెడ్డి పట్టభద్రులకు ప్రాతినిధ్యం వహించదలచుకోవడం ఒక పెద్ద విశేషం; విశేషమేకాదు, సాహసంకూడా. ధైర్యే సాహసే లక్ష్మీ అనగదా అంటారు!

నీటికొరత– మునిసిపాలిటీ హెచ్చరిక

ఎండలు ముదురుతున్నాయి; వేసవి సమీపిస్తున్నది; పెన్నలోసీరు యింకిపోయి పట్టణ నీటి సరఫరాకు అంతరాయంకలిగే వ్యవహారంవుంది. అందువల్ల నీటిని పొదుపుగా వాడండి; ఇండ్లలోని తోటలకు, గృహనిర్మాణాలకు కొళాయినీటిని వుపయోగించవద్దు; నీటికరువు లేకుండా చేయడంలో మునిసిపాలిటీతో సహకరించండి– అంటూ మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ పి నాగేశ్వరరావు సింహపురి పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

స్పెషల్ ఆఫీసరు నాగేశ్వరరావు సకాలంలో హెచ్చరిక చేశారు. అయన పట్టి రంగంలో ప్రత్యేకశ్రద్ధ, ప్రత్యేకకృషితో ఈ విధంగానే పనిచేస్తున్నాడు. పౌరులు సహకరిస్తే, టవున్ త్వరలో బాగుపడుతుంది.

గూడూరు ఎల్.ఎం.బి– హైకోర్టు ఉత్తర్వు

ఈ భూమితనఖాబ్యాంకుల పాలకవర్గాలగడువు పొడిగింది, గూడూరు భూ. త. బ్యాంకుకు మాత్రం పొడిగింపరకపోవడం అక్రమం చట్టవిరుద్ధం అంటూ పాలకవర్గాధ్యక్షుడు శ్రీ ఎద్దల వేణుగోపాలరెడ్డి హైకోర్టులో వేసిన రిట్‌ను అనుమతిస్తూ జస్టిసు వీ రెడ్డిగారు 20 తేది ఉత్తర్వు లిచ్చారు.

చట్టరీత్యా పాలకవర్గం గడువు పొడిగించాల్సిందిగాను, అంతలోగా పాత పాలకవర్గమే అధికారంలో కొనసాగాల్సిందిగాను ఉత్తర్వులో పేర్కొనబడింది. ఫిబ్రవరి 28 తేది పాతపాలకవర్గమే చార్జి తీసుకుంది.

మొకటగిరి భూ. త. బ్యాంకు పాలకవర్గం గడువు 29 తేదితో ముగిసింది. 4 తేది తాలూకా కోఆపరేటివ్ ఆఫీసరు శ్రీ కె సీతారామయ్య స్పెషలాఫీసరుగా చార్జి తీసుకొన్నారు.

వైస్‌చాన్సలర్

ఎస్. వి. యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసరు కె. సచ్చిదానందమూర్తి తాత్కాలికంగా 4 తేది నెల్లూరు వచ్చారు. వి ఆర్. కాలేజి వార్షికోత్సవ సభలో పాల్గొన్నారు.

ఎమర్జెన్సీలో విద్యార్థుల్లో ఏర్పడిన క్రమశిక్షణ ఎప్పటికి కొనసాగాలని; కేవలం క్లాసుల్లో లెక్చరర్లు చెప్పేదాని మీదనే ఆధారపడకుండా, స్వయంకృషితో అవసరమైన పుస్తకాలు చదివి విద్యార్థులు వృద్ధిలోకి రావాలని– వైస్ చాన్సలర్ అన్నారు. కాలేజిల్లో మంచి గ్రంథాలయాలు తయారుకావాలని ఒకమాట అన్నారు కాని అది బహుకొ వి. ఆర్. కాలేజి లైబ్రరీని చూచిఅన్నమాట అయివుండదు.

పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఎ. కమల విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి స్వాగతించారు.

సర్వోదయ సంబరాలు

సర్వోదయాకాలేజి వార్షికోత్సవాలు 25 తేదినుండి మూడురోజులు జరిగాయి. మొదటిరోజున సినిదర్శకుడు శ్రీ డి. వి. నరసరాజు అధ్యక్షులయ్యారు; విజయవాడ కె వి. ఎ. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ సుందరం ప్రసంగించారు. ప్రిన్సిపాల్ శ్రీ వి. మాధవరావు స్వాగతించారు.

సభానంతరం డాక్టర్ ధారా రామనాథశాస్త్రి, అయన సోదరుడు రాధాకృష్ణమూర్తి 'నాట్యావధానం' చేశారు. ద్రౌపదిని పెళ్ళాడి పాండవులపక్షాన చేరడానికి కర్ణుడు అంగీకరించి, ద్రౌపదిని తిరస్కరించివుంటే కృష్ణుడు పరిస్థితి ఎట్టావుండేదో– అన్నసమస్యను అత్యద్భుతంగా సమీందారసోదరులు.

రెండవరోజు ఆంధ్రా యూనివర్సిటీ ప్రొఫెసరు శ్రీ కె వి కృష్ణయ్య, సినిసంగీతదర్శకుడు శ్రీ టి చలపతిరావు; చివరిరోజున కలెక్టరు శ్రీ అర్జునరావు, రచయిత శ్రీ పాగుమ్ము పద్మరాజు ప్రసంగించారు. శ్రీమతి పైడా సుశీలమ్మ బహుమతులు పంపిణీ చేశారు.

మొత్తానికి ఈ ఉత్సవాలు కోలాహలంగానే జరిగాయి. సరే; విద్యార్థులు జరుపుకునే ఈ ఉత్సవాల్లో ప్రతిరోజూ వేదికమీద కమిటీసభ్యులు ఆసీను లై ఉపన్యసించడం– అదొక సర్వోదయ సంప్రదాయం కాబోలు!

కొత్తబ్యాంకు

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు నెల్లూరుశాఖను 27 తేది శుక్రవారమునాడు కలెక్టరు శ్రీ అర్జునరావు ప్రారంభోత్సవం జరిపారు.

నవలాకారుడికి సన్మానం

'సురేఖ' వగైరా అరడజను నవలలు వ్రాసిన నెల్లూరీయుడు శ్రీ వేగూరు దశరథరామరెడ్డిని ఇటీవల టౌన్‌హాల్ రీడింగు రూములో శ్రీ ఆర్ ఎల్ రెడ్డి అధ్యక్షతన 'నవ్యకళాధారతి' పురంగా సన్మానించింది. శ్రీ మోదర్ర రామకృష్ణయ్య, శ్రీ మరువూరు కోదండరామరెడ్డి, శ్రీ పొన్నాల రామసుబ్బారెడ్డి, శ్రీ ఎం. విశ్వనాథరెడ్డి వగైరాలు సన్మానితుడి గురించి వండిస్తూ ప్రసంగించారు

నెల్లూరు బజారు

వివిధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే తక్కువగా అడుగుతున్నారట వ్యాపారులు. రూ 714 నిర్ణయ ధర అయితే, బదు పది కోతపెడుతున్నారట. ది ఆర్. ఓ. గారూ ఈ అక్రమాన్ని అరికట్టరేమో?

ఈరోజు ధరలు:

మొలగొలుకు	(పాతవి)	840–00
మొలగొలుకు	(కొత్తవి)	780–00
సజ్జలు		800–00
జొన్నలు		900–00
రాగులు		750–00

ప్రత్యేక విజ్ఞప్తి

గౌరవనీయులైన జమీందారులకు: తపాలాఖర్చులు బహుదైనాయి. వి. పి. వంపాలంటే ప్రతి వి. పి కి రూ 3–70లు తపాలాదార్లీలకు చెల్లించవలసి వుంటుంది. మన ఇద్దరికీవీడుగ. కాన తమ చందాలను, దయచేసి వి. పి. తో అవసరంలేకుండా పంపి పత్రిక నిర్వహణకు యథావిధి తోడ్పడ ప్రార్థన.

—చందా వివరములు 1-1-76 నుండి—

సంవత్సర చందా మనదేశంలో	—	రూ 25–00
విమానంలో ఇతరదేశాలకు	—	రూ 170–00
స్టీమరులో ఇతరదేశాలకు	—	రూ 90–00

—మేనేజరు, జ. ర్.

1-3.76 నుండి
31.3.76 వరకు

ఉగాది కానుక

స్కిప్పర్ 4 బాండ్ల ట్రాన్సిస్టరు

15RL-517 రు 650/-

పన్నులు అధికము.



15 R L 517

కొన్నవారికి రు. 50-00 విలువగలిగిన "టి సెట్టు" ఉచితముగా యివ్వబడును.

PHILIPS

సాయినాధన్ అండ్ కంపెనీ

Phohe : 78 NELLORE

ప్రకటన

గూడూరు సహకార వ్యవసాయాభివృద్ధి బ్యాంకు (భూమితనఖా బ్యాంకు) లో చెల్లించవలసిన అప్పు వాయిదా మొత్తము లను తే 31–3–76 ది లోగా చెల్లించిన వారికి రూ 100 కి రూ 2-00 లు రిబేటు యివ్వబడును. కావున యీ అవకాశమును యీ బ్యాంకు ఋణదారులు సద్వినియోగం చేసికొనవలసినది.

ఇట్లు,

యద్దల వేణుగోపాలరెడ్డి బి. ఏ. — ప్రెసిడెంటు.

పి. జయరామిరెడ్డి — సెక్రటరీ.

కలెక్టరును బెదిరించిన కావలి 'ముఖ్యమంత్రి'కి నెల్లూరు జైలుప్రాప్తి!

26 వ తేది అర్ధరాత్రిదాటి 40 నిముషాలు గడిచాయి. అంటే తెదిమారి, 27 వచ్చిందన్నమాట. ఆ వేళకానివేళగా ఫోన్ మోగింది. రాత్రి డ్యూటీ లోవున్న పూనుసుబ్బారావు ఫోనెత్తుకున్నాడు. 'కలెక్టరు అర్జునరావుగారికి మద్రాసునుంచి ట్రంకాల్'—అన్నది ఎక్స్చేంజ్ కంఠం.

'ఎవరండీ?' అన్నాడు పూను. 'చీఫ్ మినిస్టర్ని; కలెక్టర్ను పిలవ్'—అన్నది అవతలగొంతు. సుబ్బారావు కలెక్టరుకు కనెక్షనుయిచ్చి, 'అయ్యా చీఫ్ మినిస్టరుగారి నుండి ట్రంకాలట'—అని చెప్పాడు

అర్జునరావుగారు కాల్ అందుకొని, తాను ఫలానా అనిచెప్పి, 'మీరెవరు?'—అని అడిగారు. అంతే! అవతలనుంచి బూతువందాంగం మొదలైందట; ఆవాగ్ధాటి విస్మయపడిగా సాగిందట! విషయం—రామాపురం ఫ్యాక్టరీ ప్లానింగు సబ్ సెంటరట.

కలెక్టరుగారు అంతా సావధానంగా విని, మళ్ళీ నెమ్మదిగా 'ఇంతకూ మీరెవరు?' అని ప్రశ్నించారట.

అప్పుడు అవతలి మద్రాసు కంఠం 'నేను పార్లమెంటు మెంబరుకన్నా ముఖ్యమైనవాడ్ని; ముఖ్యమంత్రికి సన్నిహితుణ్ణి. ఏనా 25 తేది నేను నిన్ను కలుసుకొని రామాపురం సబ్ సెంటరు విషయం చెప్తే నీవు లెక్కచెయ్యలేదు. నేను ముఖ్యమంత్రికి ముఖ్య స్నేహితుణ్ణి. నేను తలచుకొంటే నిన్నేమైనా చెయ్యగలను' అని హుంకరించాడట—ఆంగ్లభాషలో!

అర్జునరావుగారు అప్పటికీ తొణక్కుండా 'నీ పేరేమిటి?' అని అడిగారట అప్పుడు అవతలాయన 'వా పేరు కూరపాటి మాలకొండయ్యనాయుడు. కావలినుంచి' అన్నాడు.

కావలిలో సబ్ సెంటర్ కట్టించమని అర్జర్లువేస్తే, నీవు.....హరిజనుడివి... లెక్కచెయ్యవా? కావలిలాంటాకాలో ల్యాండ్ సీలింగు కేసుల్ని తోసిపెయ్యడంలో నీ పాత్రమిటో నాకు తెలియదనుకొన్నావా? నీ అంతుచూస్తాను, జాగ్రత్త'—అన్నాడట ఆరోగ్యమంత్రి రాజమల్లునుకూడా ఇలంపేట నీవంగా తిట్టినాడట.

తర్వాత అర్జునరావుగారు టెలిఫోన్ పెట్టేసి ఎక్స్చేంజ్‌లోని ఏవరాలు అడిగితే, ఆట్రుంకాల్ మద్రాసు సి. ఐ. టి. నగర్ 442343 నంబరునుంది వచ్చిందని తెలియజేశారట.

అతర్వాత కలెక్టరుగారు పోలీసు రిపోర్టివ్వడం, పోలీసు ఈ 'ముఖ్యమంత్రి'ని 1 వ తేది అరెస్టు చేసి, 2 వ తేది నెల్లూరు—రెండవ అదిషనల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు కోర్టులోహాజరుపరచడం, లాయరు ఇవిష్ణు శర్మ ముద్దాయిపక్షంగా బెయిల్‌కోరడం, జరిగాయి.

ఇవ్వాళ 'కావలి ముఖ్యమంత్రి' నెల్లూరుజైల్లోవున్నాడు. బెయిల్ పిటిషన్ 6 వ తేదికి వాయిదాపోరు.

ఈ కూర పాటి మాలకొండయ్య నాయుడు ఎవరోకాదు. కావలి సమితి—తిమ్మనసముద్రం సర్వంచ్; రకరకాల వ్యాపారాల్లో లక్షలార్జించిన బంగారు పిచ్చుకని ప్రతీతి. సినిమా నిర్మాతకూడా! 'దేశమంటే మనుషులోయ్' అనే దేశభక్తిప్రబోధాత్మక చిత్రంతీసినవాడు

ఉదయగిరి తాలూకా రామాపురంలో ఫ్యాక్టరీప్లానింగు సబ్‌సెంటర్ భవనం నిర్మించాలని ప్రభుత్వ ఉత్తర్వులున్నాయట. అది అక్కడకాకుండా, దాని సమీపాన్నేవున్న కాకొల్లువారిపల్లె అనే మరో గ్రామంలో కట్టించాలని ఈ నాయుడు ప్రయత్నమట హైదరాబాదుదాకా వెళ్ళి ప్రయత్నాలు సాగించినట్లున్నారు; అవేవీ ఫలించినట్లులేదు.

ఆరోగ్యమంత్రి రాజమల్లుపి. ఏ. చేతనో మరెవరిచేతనో ఇటీవల డి. ఎం. ఓ. ట్రంకాల్ చేయించి, సబ్ సెంటర్ కాకొల్లువారిపల్లెకి మార్చమని చెప్పించాడనికూడా తెలుస్తూంది ఐతే కలెక్టరు ఈ ఫోన్ దడబుదలకు చలించకుండా, ఉత్తర్వుల ప్రకారం రామాపురంలో కట్టించడానికి పూనుకొన్నారట

అది ఈ మాలకొండయ్య నాయుడికి అవమానమైపోయిందని; ముందురో జు కలెక్టర్ను కలసుకొని చెప్పుకొన్నాడని; కలెక్టరు రూలు ప్రకారం వ్యవహరిస్తామే కాని మరొక విధంగా జరగదని ఖచ్చితంగా చెప్పారని వింటున్నాము.

దానిమీద జరిగినట్లుంది ఈ 'ముఖ్యమంత్రి' ట్రంకాల్ ఉదంతం. కె. ఎం. కె. నాయుణ్ణి డి. ఐ. ఆర్. క్రింద అరెస్టు చేశారు. మరొక వ్యక్తిగా నటించి మోసం చెయ్యబూనడం, అధికారిని దబాయించడం బెదిరించడం వగైరా నేరాలక్రింద కేసు పెట్టబడింది

——

మేము—మీరు

(2వ పేజి కొరవ)

బుచ్చి, తురిమెర్ల మధ్య దూరం తగ్గే అవకాశమేలేదు. సర్వేపల్లికాల్వమీద వంతెన కట్టే గూడూరు నెల్లూరు మధ్య దూరం తగ్గుతుందా?

విజయవాడ -ఎం.ఎల్. కాంతారావు

★

[ఈ పాఠకుడు ఎత్తిచూపిన వివరణ సరైనదే. ఈ వంతెనవల్ల తురిమెర్ల బుచ్చికి దగ్గరకాదు; తురిమెర్లకు వైపున్న గ్రామాలకు దగ్గరవుతుంది, బిట్టి రాకముందు ఆ గ్రామాలచుట్టు తిరిగిరావలసి వచ్చేది. ఇప్పుడు సరాసరి మార్గం ఏర్పడింది. —సం.]

——

జనవాణి

(2వ పేజికొరవ)

టూనా? అడుగుతీసి అడుగువేస్తే గుటలు, డ్రయినేటి మాతలు, సైడుకాల్వల!

సౌత్‌స్టేషను గేటు మూతపడిన తర్వాత, ఈ లెవల్‌క్రాసింగు ఏర్పడ్డ తర్వాత ఈ రోడ్డులో జనవాహతనందారం చాలా ఎక్కువైంది. పాదచారుల సంగతి అటుంచండికాసి, లారీలు బస్సులు కార్లు ట్రక్టాలు సైకిళ్ళు బండ్లు పడ్తున్న అవస్థలు వర్ణనాతీతం! అమధ్య వానలో రెండు బస్సులూ ఒకలారీ కూరుకపోయాయి!

నెల్లూరిని ముత్తుకూరుతట్టు గ్రామాలలో కలిపే ఈ కీలకమైన రోడ్డును మునిసిపాలిటీవారు అశ్రద్ధచేయడం తగునా?

నెల్లూరు —నెడోప్ర

——

జనరల్ పవర్ ఆఫ్ అటార్ని రద్దు నోటీసు

నెల్లూరు టవున్, దిన్నబజారులోని "మహదేవ్ జ్యోయంత్రి" ప్రొప్రయిటరు రాజారాం విఠోబా పటేల్, అను నేను నా వ్యాపార వనులు జరుగవలందులకు నా కుమారుడు (1) మహదేవ్, నా తమ్ముడు (2) నారాయణ విఠోబా పటేల్ అనువారలను నా జనరల్ పవర్ ఆఫ్ అటార్నీగా యేర్పాటుచేసి యుండినాము. వారలుభయులకు యిద్దియుండు జనరల్ పవర్ ఆఫ్ అటార్నిని అందుమూలముగా రద్దుపరచుచున్నాను. పైవారలు నా యేజంట్లుగాదు. వారలు నా యేజంట్లుగా జరుపు వనులు నన్ను బద్ధగిందపు పైవారలకున్ను తెలుపడము యేమనగా నేను వ్రాయించి యిచ్చిన పవర్ ఆఫ్ అటార్నిని రద్దుపరచినాను గనుక యిక నాతరపున మీరు ఏలాటి వనులు వ్యాపారము వగైరా చేయగూడదు.

ఇట్లు,

రాజారాం విఠోబా పటేల్

జబ్బున అమ్మకానికి

నెల్లూరు- బృందావనంలో రాయవరపు శంకరయ్యగారి యింటికి తూర్పువైపున ఆనుకొనివున్న రెండు యిళ్ళు 15/258, 15/258 ఎ – అమ్మబడును.

—వివరాలకు —

ఆమంచర రామనాథరావు

ముంగమూరువారివీధి – నెల్లూరు

—గొప్ప ధారావాహిక నాటకం—

15-3-76 తేది సోమవారం

రాత్రి 10 గంటలకు

ఆత్మకూరులో బస్టాండు వద్ద

శ్రీ రామాంజనేయయుద్ధం

ఆంజనేయ : శ్రీ పి. లక్ష్మణరావు
(సంపత్‌నగర్)

1వ రాముడు : డి. వి. సుబ్బారావు
(రిటైర్డిస్టు)

2వ రామ . అమగపు సత్యనారాయణ

నారద : బి. రామకృష్ణశాస్త్రి
(సీనియర్క్లర్)

శాంతిమతి : శ్రీమతి రాజకుమారి
(రిటైర్డిస్టు)

— రేట్లు —

10.00, 5.00, 2.00

నెల్లూరు సబ్ కోర్టులో

ఐ. ఎ. 544/75 ఓ. ఎస్. 114/75

శ్రీ వెంకటరమణ ఫైనాన్స్ కార్పొరేషన్ —వాది

జి. సుబ్బయ్యకు —ప్రతివాది

రెస్పాండెంటుయగు గుర్రం సుబ్బరాయుడు సన్ ఆఫ్ రామచంద్రయ్య అనువారికి ఆక్షేపణ నోటీసు—


ఈ నెంబరున వాదికి ప్రతివాదివలన చేరగలబాకీని రాబట్టుకొనుటకుగాను ప్రతివాదియొక్క స్థిరాస్తి నహలు జప్తిచేయమని కోరి పిటిషన్ దాఖలుచేసినందున మీకు నోటీసుజారిత్తం తే 2-4-76 దికి వాయిదా వేసినార. నాటిదినం వుదయం 11 గంటలకు స్వయముగాగాని లేక వకీలుద్వారాగాని తెలువుకొనవలెను. లేయెడల మీ పరోక్షమందు విచారణ చేసి తీర్మానించబడునని తెల్పడమైనది.

—కె. ఎ. ఎస్. గుప్త,
వాదితరపు అడ్వకేటు

Vijey

విజె "సేవింగ్సు స్కీం"

కూడబెట్టండి! గెలవండి!



15 నెలలు గడువుమాత్రమే

సభ్యత్వరుసుము 50, 100, 125, 150, 175, 200

మొదటివాయిదా మొత్తానికి సమానముగ ప్రోత్సహించే "బహుమతి కూపను" ఆ కూపను వెలకు మా షాపులో బహుమతులు పొందవచ్చును.

—అధునాతనమైన ఇంటి పరికరములు పొందండి—

వివరములకు

విజె ఎంటర్‌ప్రైజెస్

8, ఏ. సి. బిల్డింగ్సు - ఫోన్ : 1058

ట్రంకురోడ్డు - నెల్లూరు.

యల్లాయపాళెం గ్రామపంచాయితి

వేలం మరియు టెండరు ప్రకటన

నెల్లూరుజిల్లా కోవూరుతాలూకా యల్లాయపాళెం గ్రామపంచాయితికి సంబంధించిన ఈ క్రింది హక్కులు మరియు వస్తువులకు తే 17—3—1976 ది బుధవారము మధ్యాహ్నం 3 గంటలకు బహిరంగముగా వేలం వేయబడును.

వ. నెం	వివరములు	ధరావత్తు
1)	గుంటలలో చేపలు పట్టుకొను హక్కు	రు 50-00
2)	దొంకలలో చేప పిరుకొను హక్కు-	రు 50-00
3)	కంపోస్టు	రు 25-00
4)	పాత న్యూసు పేపర్లు	రు 25-00
5)	పాత బోర్‌వెల్ యినుపసామానులు	రు 10-00
7)	స్ప్రేయర్లు (Hand operated) పాతది 1	రు 10-00

మరియు ఈ క్రింద తెలిపిన వస్తువులు సప్లయికి తే 18—3—76 ది మధ్యాహ్నం 3 గంటలవరకు సీలువేసిన పెండరులు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 3-30 గంటలకు హాజరయిన పెండరుదారుల ఎదుట పబ్లిక్‌గా బద్దలుచేయబడును.

7)	మంచినీటిసరఫరా పథకమునకు మరియు బోర్‌వెల్స్‌కు కావలసిన వస్తువులు—	రు 50-00
8)	పి. హెచ్. పామానులు	రు 25-00
9)	క్లోరినేషన్	రు 25-00
10)	కిరోసిన్ మరియు విద్యుత్‌దీపములకు కావలసినవస్తువులు	రు 25-00
11)	బియ్యాలో సిబ్బందికి దుస్తులు, చెప్పులు—	రు 20-00
12)	హ్యాండు ఆపరేటెడ్ స్ప్రేయర్లు (3)	రు 50-00
13)	సిమెంటు దెత్తలొట్టు	రు 50-00

1975-76 సంవత్సరమునకు సంబంధించిన 3, 4 మరియు 11 అయిటములు మరియు మిగిలిన అయిటములు 1976-77 సంవత్సరమునకు సంబంధించిన వేలములు మరియు పెండర్లు గ్రామపంచాయితి కార్యాలయమునందు కార్యనిర్వాహక అధికారిచేగాని లేక వారి అనుమతిపొందిన వారిచేగాని బహిరంగపరచబడును. ప్రతిఒక్కరు సరైన ధరావత్తు చెల్లించి పాల్గొనవలయును. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయువేళలలో తెలిసికొనవచ్చును.

జె. జయగోపాల్
కార్యనిర్వాహక అధికారి
యల్లాయపాళెం గ్రామపంచాయితి

వెంకటగిరి గ్రామపంచాయతీ

వేలము, టెండరునోటీసు

నెల్లూరుజిల్లా, వెంకటగిరి గ్రామపంచాయతీలో 1976–77 సంవత్సరమునకు (తే 1-4-76 ది నుండి తే 31-3-77 ది వరకు) రుసుములు వసూలు చేసుకొను హక్కును తే 19-3-76 ది శుక్రవారం సాయంత్రం 3 గంటలనుండి వెంకటగిరి గ్రామపంచాయతీ కార్యాలయమునద్ద ఎగ్జిక్యూటివు ఆఫీసరువారిచేగాని లేక వారి అనుమతిపొందినవారిచేగాని బహిరంగముగా వేలము వేయబడును. వేలముపాటలో పాల్గొనదలచినవారు వాటికెదురుగాచూపిన ధరావత్తులు చెల్లించి, మరియు రు 2000 లకు తక్కువలేకుండా సాల్వెన్సీ సర్టిఫికేటు దాఖలుచేసి వేలముపాటలో పాల్గొనవలయును. మిగిలిన విషయములు పంచాయతీ కార్యాలయము పనిచేయువేళలలో తెలుసుకొనవచ్చును.

నెం.	వివరములు	ధరావత్తు
1)	కూరగాయలమార్కెట్టునందు రుసుములువసూలుచేసుకొనుహక్కు	రు 200
2)	మత్స్యమాంసముల మార్కెట్టునందు రుసుములు వసూలు చేసుకొను హక్కు–	రు 200
3)	స్టాండుహావుసునందు రుసుములు వసూలుచేసుకొనుహక్కు	రు 200
4)	బస్సుస్టాండునందు రుసుములు వసూలుచేసుకొనుహక్కు	రు 100
5)	1385 ఫసలీకాలమునందు వెంకటగిరి, ధర్మాపురము	రు 10
6)	గ్రంథాలయ పాత వార్తాపత్రికలు వేలము	రు 10

ఈ పంచాయతీకి 1976-77 సంవత్సరమునకు దిగువ నమూదపరచిన కావలసినవస్తువులు సప్లయిచేయదలచినవారు సీలు వేయబడిన తమ టెండరు అర్జీలను ధరావత్తు రసీదు తో జతపరచి వెంకటగిరి గ్రామపంచాయతీ యగ్జిక్యూటివు ఆఫీసరవారికి తే 17-3-76 ది బుధవారం సాయంత్రం 4 గంటల లోపల అందచేయవలయును. అదేదినం సాయంత్రం 4–30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున టెండర్లు తెరువబడును. వివరములు కార్యాలయము పనిచేయువేళలయందు తెలుసుకొనవచ్చును.

1)	1976–77 సంవత్సరమునకు ఎండుగడ్డి సప్లయిచేయుట	ధరావత్తు రు 25
2)	,, ,, ఎద్దులకు ఉలవలు సప్లయి	రు 25
3)	,, ,, ఎద్దులకు నున్న సప్లయి	రు 10
4)	సున్నము సప్లయి చేయుట–	రు 10
5)	స్టేషనరిసామానులు సప్లయిచేయుట–	రు 25
6)	ఫినాయిలు సప్లయిచేయుట	రు 50
7)	బ్లీచింగపౌడరు సప్లయి చేయుట–	రు 50
8)	డి. డి. టి. మరియు పయాటిను సప్లయిచేయుట–	రు 50
9)	బైర్లు, ట్యూబులు, పేరింగులు, రిమ్ములు సప్లయిచేయుట–	రు 100
10)	వీధి విద్యుత్‌దీపములకు బ్రాకెట్లకు జి. ఐ పైపు సప్లయిచేయుట	రు 25

యస్. సుబ్బయ్య
ఎగ్జిక్యూటివు ఆఫీసరు
వెంకటగిరి గ్రామపంచాయతీ – 1-3-76 తేది

ది నెల్లూరు కో ఆపరేటివు అర్బన్ బ్యాంకు లిమిటెడ్

నెం. 2319. నెల్లూరు.

మహాజనసభ నోటీసు

ఈ బ్యాంకు యొక్క మహాజనసభ (General Body Meeting) తే 14—3—1976 ది ఆదివారము సాయంత్రము 3 గంటలకు నెల్లూరు కో ఆపరేటివు సెంట్రలుబ్యాంకు భవనములోని మీటింగుహాలులో జరుగును. కావున సభ్యులందరు సమావేశమునకు హాజరుకావలసినదిగా కోరడమైనది.

నెల్లూరు
22-2-1976

ఏ. అనంతరామయ్య
ప్రెసిడెంటు.

D 5

ఎల్&టి మాన్యుయల్ స్టార్-డెల్టా స్టార్టర్
10 హెచ్.పి. వరకు గల మోటర్ల కోసం

* ఆధారపడదగినది
* నడపడం మరియు అమర్చడం తేలిక

తయారుచేయువారు :
లార్సెన్ & టూబ్రో లిమిటెడ్



అథరైజ్డ్ స్టాకిస్టు :
జె. రామక్రిష్ణయ్య & కం.
న్యూ టాకీస్‌కి ఎదురుగా, నెల్లూరు

శివారెడ్డి పద్యాలు

డి. కె. చాలెంజి కాన్వెంషన్—

ఈకపాలన కాఫీ, యిర్వేషనుకార్డు
రాకపోయిన దీని రాజ్యమంట,
పాలనంట దీనికానేటి పేరంట
అమిత మోజు యీడి రాదిసుంది.

చదువు వేర్పడ లో, సాహిత్యసంపత్తి
గరవడ లో వీవి కారినేర్పు,
కూర్పు వోర్పు మెచ్చుకోదగ్గ విషయమ్ము
ఆమెలిప్పు సూక్తి కదా గిప్పు.

రోమాంచ దద్దరిస్తవి
నీమాట[illegible]చేనె హవలు, నిగనిగలాడెా
నీమూ మ్మున డి కే
చాలేటి ప్రశస్తి ప్రాకెగా దిక్కుల[illegible]!

ఆకవిద్ద చదువు అతిముఖ్యమంటకు
అర్థిమూరు, కీడము అంత మటుకు,
వంటచేసి పెట్టి వడ్డిం చెదిక నున్న,
పొయ్యిడాదికి కపోతె వద్దు!

ముసిరెకొద్ది మా పి. ముట్టిగట్టేకొద్ది
యెక్కువాయె చెణుకు లెక సికాలు
మధురము జిలాపి మన ఎక్కు గొంర్లో
గోపాలయులో, గోకి గొడవ చెయకు!

అయె పాతికేళ్ళు అన్నారి, మిముజూచి
అదినాల్లో తాము అద్భుతేటు,
ఫస్టు గేడు చీపుజస్టీసుచీనాడు
ప్రతిది యీశ్వరేచ్ఛ ప్రభువుదయర.

నన్నుజూచి యేలనవ్వేరు అమ్మాయి
లారమీరు? వేస్త లాంగుకోటు,
తలకురంగుబూస్త తర్వాత జూపిస్త
నాతడాక, లేడు నాకు తోక!

ప్రసన్న

అప్రసన్న, వెన్న, అందాలసురపొన్న,
అన్నిటిల్లో మిన్న ఆ నవీన
వరుడు దొడ్డ, కంచి గరుడసేవేగాని
పెళ్ళిగాదు, జనము వెల్లువంది!

సగము సగమటున్న సవరటంగారొళ్లు
దారదేసికళ్ళు, సన్నతాటి
మొగ్గలంటిపళ్ళు, ముద్దుగుమ్మలు లేక,
రాక కట్టబోదు కక్తి పెళ్ళి!

పోరు, కుమ్ములాట, పోట్లాట, కొట్లాట
పెద్దపెద్దతలల రద్దిచ్చ
చిందుకొరకు గేట్లో సందట్లోదూ గాను
పాతవాట్లగనుక పడుకులేస్తు!

కవిత్రయం

ఎక్కడ నేర్చితివింతటి
దక్కనికవనమ్ము? యెర్నాప్రగడదివినా
మక్కువదీరదు, తెలుగుల
అక్కందీర్చావు, మిన్నలన్నిటమీరా!

తగ్గేర్వరు, మొగ్గేర్వరు?
ముగ్గురుముగ్గురె యంత్రిమూర్తులు, కవితా
దిగ్గజములు వారికి తల
యొగ్గి సమర్పింతు నేనమోవాకమ్ముల్

ఉన్నమాట

(3వ పేజీ తరువాత)

జరిగేరోజులు స్వతంత్రానికముందే పొయ్యాయి. ఇప్పుడు ఎమర్జెన్సీలో కొత్తగా రమ్మంటే ఎక్కడనుండి వస్తాయి? నాయకుల అంతరంగికులకు కొన్ని సీట్లు; కులాల వారీగా కొన్నిసీట్లు; హరిజనగిరిజన బలహీనవర్గాలపేరుతో కొన్నిసీట్లు; యంగ్ బ్లడ్‌కు కొన్నిసీట్లు—ఈవిధంగా ఇన్ని రకాలుగా, ఇన్నిపేర్లమీదుగా పంపకం జరగాలి. అది ఎంతదుస్సాధ్యమైనపనో, మన నాయకులు ఎంతగా తలలు పగలగొట్టుకుంటేగాని ఇటువంటి జటిల సమస్యలు పరిష్కారమవుతాయో మనం సులభంగా వూహిచుకోవచ్చు.

హరిజనులు గిరిజనులు యువరక్తాల సంగతి అటుంచి; వాటా రావలసిన నాయకులు మాత్రం తక్కువగా వున్నారా? అందులో మొదటివారు ముఖ్యమంత్రి; రేపు ప్రత్యక్షంగా పోటీచేసి అభ్యర్థులందరిని గెలిపించవలసినవారు ఆయన. ఆయన వినక తప్పని సలహాదార్లు, సహచరులు కొందరు ఆ వాటాలోకి ఎవరుపోతారో, ఎందరు పోతారో మరి! హోం మంత్రి బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెస్ కార్యదర్శి పి. వి. వున్నారు. వీళ్ళు తమకు వాటా ఇవ్వకుంటే వూరుకుంటారా? మళ్ళీ కులాలున్నాయి; వీరి వాటాల్లోనే కులాల సర్దుబాటుకూడా జరగాలి. కనీసం ఇద్దరు కమ్మలు, ఇద్దరు రెడ్లు, ఒక హరిజనుడు, ఒక ఆడస్త్రీ అయినా వుండాలి. ఈ నాయకులందరిని విస్మరించి, నేరుగా ఇందిరమ్మనో, లేక మరొక కేంద్రముఖ్యుణ్ణో పట్టుకొని పలుకుబడి ప్రయోగించుకునే వారుంటారు. గత పర్యాయం శాసనమండలి ఎన్నికల్లో ఒక రాయలసీమరెడ్డి నేరుగా ఇందిరమ్మద్వారానే సీటు సంపాయించుకొచ్చుకున్నాడట! ఇన్ని దశలు, ఇన్ని సోపానాలు, ఇన్ని అడ్డదారులు, ఇన్ని మాయమర్మాలు, కుట్రలు కుతంత్రాలు ఇమిడివున్న ఈ సెలక్షను తతంగంలో అధికార్యరంగా ఎక్కడుంటాడు? ముఖ్యమంత్రి మర్యాద చూపితేనో, ఇందిరమ్మ మనసుందితేనో తప్ప రంగాగారి ప్రశ్నలేదు.

పోరాటాలతో అలసిపోయినా ఇంటి కొస్తే ఆప్యాయతచూపి ఆత్మస్థైర్యాన్ని గూర్చే అర్థాంగి వుండేది బదార్యరంగాకు. ఇప్పుడామె మరణించింది. రాజకీయాలమీద, రైతాంగ సమస్యలమీద, ప్రజాసేవా రంగంమీద ఈ ముదిమితనంలోకూడా ఆయనకు మమకారం పోలేదు, వుత్సాహం తరగలేదు, విశ్వాసం మొక్కపోలేదు. ఆయనకు రాజ్యసభ సభ్యత్వమిస్తే భారత రైతులకు రాజధానిలో ఒక గట్టిగొంతు వస్తుంది; స్వార్థమెరుగని ఒక వృద్ధ యోధుని గుర్తించిన, సత్కరించిన గౌరవం రాష్ట్ర, కేంద్రనాయకులకు కలుగుతుంది; ఆ 'పయొనీర్ ఆఫ్ పాలిటిక్స్'కు అజ్ఞాతవాసం నుండి విముక్తి కల్గించినట్లవుతుంది.

పంచాంగం

ఫాల్గుణమాసము

ఈ మాస శుక్లపక్ష ప్రతిపత్, ద్వితీయ, షష్ఠియులు ఒకేరం నక్షత్రమడియుట తక్కువ ఇది యీ మాసము గమనించతగినది.

నిర్దుష్ట ముహూర్తము

మార్చి 11, 12 తేదీలు వాస్తుముహూర్త విగ్రహం.

మార్చి తిథులు

6 శని	పంచమి	మ 2-09	గం.ని.
7 ఆది	షష్ఠి	మ 3-42	,,
8 సోమ	సప్తమి	సా 4-46	,,
9 మంగళ	అష్టమి	సా. 5-20	,,
10బుధ	నవమి	సా. 5-24	,,
11గురు	దశమి	సా. 4-57	,,
12శుక్ర	ఏకాదశి	మ 3-59	,,


—పిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

Pilot పైలెట్ డీజల్ ఆయిలు ఇంజన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడినది.
మిడిల్ ఈస్ట్ దేశాలకు ఎక్కువగా ఎగుమతి అవుతున్నది. మనదేశానికి విదేశ మారక ద్రవ్యాన్ని సమకూరుస్తున్నది.

పేటన్నిటికి కారణం:

పైలెట్ ఇంజనుయొక్క పనితనం



శ్రమలేని,
నమ్మకమైన,
సుతిమెత్తని నడత.

6 HP 650 RPM
8 HP 850 RPM
10 HP 950 RPM

తయారుచేయువారు: —
మవాని ఇంజనీరింగు వర్క్సు
10, భక్తినగర్ స్టేషన్ ప్లాట్స్
రాజకోట్ (గుజరాత్) 360002

గ్రామ్స్: పైలట్   ఫోను: 25262, 28533

డిస్ట్రిబ్యూటర్సు:—
M/s రాధాకృష్ణా ఎంటర్ ప్రైజస్,
సుబేదారు పేటరోడ్డు - నెల్లూరు-1.
ఫోన్: 1594

వెన్నెలకంటి సుబ్బారావు కాలధర్మం- స్మృతిచిహ్నంగా సత్రం!

ఏప్రిల్ నెలలో తిరిగి మేము నెల్లూరు చేరాము. దుర్ముఖివైశాఖ బహుళ షష్ఠి గురువారం అంటే ఆనెల 7వ తేదిన మా పెంపుడుకూతురు ధర్మసంపర్ధని వివాహం జరిపించాను. నా నాలుగోభార్య మహాలక్ష్మి సోదరుడైన పెట్లూరు మాలకొండరావు వరుడు. నా జ్ఞాతిసోదరుడు వెంకట కృష్ణయ్యకుమారుడైన వెంకటస్వామిది ఉపనయనంకూడా నేను చేశాను. ఈ రెండు శుభకార్యాలకుగాను నాకు 500 రూపాయల దాకా అప్పైనవి. ఇక్కడ ఒక విషయం వ్యక్తపరిచటం ఉచితమనుకుంటాను. నా ఉద్దేశమూ, నా మూడో భార్య కనక ఉద్దేశమూ మాచిడ్డను తన (కనక) సోదరుడు పిచ్చయ్యకిచ్చి పెళ్ళి చేదామనే. అయితే తరవాతతరవాత ఆతడి ప్రవర్తనవల్ల, ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకోనని ఆతడు మొండికెత్తడంవల్ల, ఈ విధంగా మాల కొండరావుకు నా కూతురునిచ్చి పెళ్ళి చేయవలసి వచ్చింది అయితే పిచ్చయ్య పెండ్లి

వెన్నెలకంటి సుబ్బారావు జీవయాత్రా చరిత్ర

— అనువాదం —

డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు

అయిన తరవాతనే-చిత్తూరులో ఆతనికి వేరే వాళ్ళు పిల్లనిచ్చారు– నేను నాచిడ్డ పెళ్ళి చేశాను. ప్రొవిన్షియల్ కోర్టులో కొద్దినెలలక్రిందటే పిచ్చయ్య రైటరుపనిలో చేరాడు. నేను కొన్ని సంవత్సరాలక్రితం ఆతడికి ఏదైనా ఉద్యోగం చూపించవలసిందిగా సిఫారసుచేసి ఉండటంతో, జార్జికసమేబర్ గారిప్రాపకంతో అందదండలతో ఆతడికా ఉద్యోగం వచ్చింది.

ఈ శుభకార్యాలు జరిపించిన కొద్దిరోజులకు నేను కోడూరు శ్రోత్రియానికి వెళ్ళి, అక్కడ కొన్నిరోజులున్నాను– చెరువుల మరామత్తులు, అప్పుడప్పుడు వచ్చివుండేందుకుగాను ఇల్లు కట్టిస్తూనూ.

1838సెప్టెంబరులో నేను తిరిగి నెల్లూరు వచ్చిన తరవాత నాకు ప్రాణం పోవలసినంత జబ్బు చేసింది. అక్టోబరులో ఒకరోజు నాఆశ పూర్తిగా వదులుకున్నారు. ఒకరాత్రి కొన్ని గంటలసేపు ప్రాణం పోయిందనే అనుకున్నారు. కాని ఎట్టానో అతియంకర పరిస్థితినుంది తేరుకున్నాను.

అటిపరవాత వచ్చిన జనవరిలో పసుతుంబంగా నేనుస్నేహితులను బంధువులను అందరినీ చూసిరావాలని, ఉత్తర జిల్లాలకు బయలుదేరాను. ఫిబ్రవరినెల మొత్తం ఒంగోలులోను గుంటూరులోను గడిపాను. 1837 మార్చిలో కొన్నిరోజులు శివరాత్రి పర్వదిన సందర్భంగా అమరావతిలోను, తక్కిన రోజులు మదిలిపట్నంలోను గడిపాను. ఏప్రిల్ లో రాజమండ్రికివెళ్ళి కొవ్వెర్లకోట వెంకటరావు కుటుంబాన్ని చూసేందుకు వాడవల్లి, ఆపంటలకుపోయినాము. అక్కడినుంది విశాఖపట్నం వెళ్ళి మా విద్వాంసులు బలిజేపల్లి పార్వతీశ్వర శాస్త్రులవారింట్లో మకాం చేశాము. అక్కడొకనెలరోజులుగడిపి, జూలై మొదట్లోనే నెల్లూరుకు తిరుగుప్రయాణం ప్రారంభించాను రాజమండ్రిలో తిరుగుప్రయాణంలో కొన్నాళ్ళు వుండిపోవలసివచ్చింది. అప్పుడు గోదావరి పుష్కరం వచ్చింది. వన్నెండు రోజులూ పుష్కర స్నానాలకోసం అక్కడ వుండిపోవలసివచ్చింది. తరవాత మొగలి తుర్రుమీదుగా మదిలిపట్నం చేరుకున్నాము. పదికోజులపాటు వీరాలకృష్ణశాస్త్రి గారింట వుండిపోయినాము. అక్కడినుంది ఆగస్టులో బయలుదేరి బాపట్ల, ఒంగోలు, పొందూరు, మాసత్రం మీదుగా ప్రయాణం చేసి, క్షేమంగా 1837 ఆగస్టు 15 తేదిన నెల్లూరు చేరుకున్నాము.

అత్యంతభేదంతో నా నాలుగోభార్య సోదరుడు, మా ధర్మ సంర్ధని తర్వాత పెట్లూరి మాలకొండయ్య మృతినిగూర్చి చెప్పవలసి వస్తున్నది. విలంబినామ సంవత్సర చైత్రబహుళ షష్ఠికి సరిఅయిన 1838 ఏప్రిల్ 15వ తేది ఆదివారం ఇది సంభవించింది. ఆతడు క్షయవ్యాధితో మరణించాడు. అనూహ్యమైన ఈ దుర్వార్త వన్నెంత కృంగతీసిందో చెప్పలేను. కొన్ని నెలపాటు నేను మంచం పట్టాను.

నెల్లూరులో మా ఇల్లు శిథిలమైపోయే దశకు చేరుతుండగా 1838 మధ్యలో దానిని బాగుచేయించక తప్పలేదు. వెయ్యి రూపాయలకు పైగానే దీనికిగాను నాకు ఖర్చయింది.

1838 నవంబరు 20వ తేదిన కుటుంబ సమేతంగాను, కొందరు మిత్రులతోను నెల్లూరునుంది బయలుదేరి మూడురోజులలో మా సత్రం చేరుకున్నాము. ముసాఫిర్ ఖానాలు, అంటే ఆవరణగృహాలు, బాగుచేయించవలసి వచ్చింది. కొన్నినెలల క్రితం కురిసిన విపరీతవర్షాలవల్ల ఇవి కూలిపోయినవి. మట్టిగోడలతో వీటిని కట్టడం జరిగింది. ఇటుకలు, పెంకులుకూడా చేయించవలసి రావడంతో ఇక్కడ నేను కొన్ని నెలలు వుండిపోవలసి వచ్చింది.

1839 జనవరిలో నేను దాలా నీరసపడిపోయినాను. నిస్సత్తువతో నడవను కూడా నడవలేకపోయినాను. ఫిబ్రవరి మాసాంతానికి జనవత్సాలు పూర్తిగా క్షీణించడమూ, దాలా ప్రమాదకరవ్యాధికి నేను గురికావడమూ తెలుసుకున్నాను. శీఘ్రమైన ఇతర రోగదివ్మోలతోకూడిన అత్యంత ప్రమాదకరమైన నరజ్వరాది. ఇతర రోగదివ్మోలు–మొదటిది శ్వాస అడకపోవడం రెండోది మూత్రకోశంలోనొప్పి. ఇక మూడోది. చివరిది శరీరం అంతటిపైనా వాపు. ఈ చివ్మోలన్నీ మాకుటుంబంలో దాలా ఆందోళన కలిగించాయి. అందువల్లగాలి మార్పు ఇంకోచోటుకు పోవడమూ, వైద్యసేవనవ్రయత్నమూ, అనివార్యంగా వెంటనే చూడవలసివచ్చింది. అందువల్ల మాసత్రం వదిలిపెట్టి అక్కడికి పదిమైళ్ళ దూరంలోవున్న గుడ్లూరుకు చేరుకున్నాను అక్కడ ఒకనెలరోజులున్నాము. అక్కడ వున్న ఈ రోజులలో సదర్ అదాలత్ కోర్టువారికి ఒకలేఖ్రాశాను. ధర్మప్రభువు లైన ఇంగ్లీషు ప్రభుత్వంవారు దేశీయోద్యోగులందరికీ వారు ఇదివరలో చెల్లించిన నేటివ్ ఫండ్‌ను మొత్తం తిరిగి చెల్లించివేస్తున్నారన్న విషయంవిని నేనీ లేఖ వ్రాశాను. జీతంలోని ప్రతివరహాకు ఒక పణం చొప్పున 1808 జూలైనుంది 1822 ఏప్రిల్ వరకు వారు చెల్లించే వుద్దేశంతో వున్నారన్న విషయం నాకు తెలియవచ్చింది. ఇది దరఖాస్తురూపంలో సమర్పించుకున్నాను దాని నకలు ఈ క్రింది విధంగావుంది

సదర్ అదాలత్ కోర్టు రిజిస్ట్రార్‌కు-

కోర్టువారి జనరలకటి ట్రాన్సలేటరైన వెన్నెలకంటి సుబ్బారావు వినయపూర్వక విజ్ఞాపనము.

అత్యంత వినయంగా తమకు కనపరచేది ఏమంటే మీ యీ అర్జీదారుడు ప్రాణభయపూర్వకంగా ఆతని జీతాన నేటివ్ పెన్షన్ సబ్ స్క్రిప్షన్ మొత్తం 546-1-1 అతడికివ్వండిగా రావలసి వుంటుందని మనవి చేసుకుంటున్నాడు.

1831 మార్చి 1వ తేది ఫోర్ట్‌సెయింట్ జార్జి గజిట్ ప్రకటన మేరకు నెల్లూరు పిన్సిపల్ కలెక్టరుగారి ట్రెజరీనుంది, ఎకౌంటెంటు జనరల్ద్వారా ఒకబిల్లు రూపంగా ఆతడికి బేరేర్లు ఏర్పాటు చేయగలరు మీ అర్జీదారుడు ఆ బిల్లాలోనే నివసిస్తున్నాడు కనక ఈ విధంగా చేయగలరు.

పైన చెప్పిన బిల్లును మీ అర్జీదారుడు రామాయపట్నం దగ్గర కనకమ్మ సత్రంలో వుంటున్నాడు కనక అదిరునామాకు పంపించగలరు. ఈ మీ అర్జీదారుడు విధిగా మిమ్మల్ని ఎప్పుడూ ప్రార్థిస్తూవున్నాడు.

(సం) వి సుబ్బారావు
రామాయపట్నం దగ్గర
కనకమ్మ సత్రం
1839 మార్చి 16.

నేనుపెట్టుకొన్న ఈ పిటీషనుకు 1839 మే 2వ తేది గల ఈ లేఖ సమాధానంగా వారందింది.

సదర్ అదాలత్

సదర్ అదాలత్ కోర్టు పూర్వపు ట్రాన్సలేటర్ వెన్నెలకంటి సుబ్బారావుకు.

మీరు పంపించిన 16రు శేడిగల బిల్లు విషయమై సమాధానంగా సదర్ అదాలత్ కోర్టు వ్యాయమార్థులు మీకిలా విధంగా తెలియజేయమని నన్ను ఆదేశించినారు. ఈ బిల్లు ప్రిన్సిపల్ కలెక్టర్, నెల్లూరుగారి నుంది మీకు చెల్లేబిల్లు 546-1-1, మీరు నేటివ్ పెన్షన్ ఫండుకు చెల్లించిన మొత్తం మీకు తిరిగి ఇచ్చేట్లు ఇది పంపించబడుతున్నది ఫోర్టు సెయింట్ జార్జ్ గజట్‌లోని ప్రకటనమేరకు, ఎకౌంటెంట్ జనరల్ ఫీజు 1 రూపాయను మినహాయించుకొని తక్కిన మొత్తానికి మీకు బిల్లు పంపుతున్నాము గ్రహించగలరని.

ఇదేవిధంగా వెంటనే యీ బిల్లు అందినట్లు తెలియజేయవలసిందని ప్రార్థన. ఈ విధంగా మీకు తెలియజేయవలసిందిగా నేను ఆదేశింపబడినాను

సదర్ అదాలత్ కోర్టువారి ఉత్తర్వుల మేరకు

(సం) జి హెచ్ రేడ్‌సన
ఫైనాన్స్ రిజిస్ట్రార్
29 ఏప్రిల్ 1839

గుడ్లూరులో ఒకనెలవుంది, అక్కడ ఏమీ ప్రయోజనం శేరపోగా, ఇంకా వ్యాధి ముదిరిపోతున్నందువల్ల సత్రవమరీ మరీ మరీ జీనిస్తున్నందువల్ల మా సత్రానికి దావులూరు, పీరుపరం అనే గ్రామాలకి వచ్చిచేరినాము అక్కడి దేశీయ వైద్యుడిచ్చిన మందుకూడా నాకేమాత్రమూ పనిచేయకపోవడంతో మా సత్రానికి తిరిగి రావడానికి తొందరచేసి వచ్చి అక్కడ చేరాము

1839 వ సంవత్సరమే, మే, జూన్, జూలై, ఆగస్టునెలలలో దాలామంది దేశీయ వైద్యులద్వారా వైద్యం చేయించుకున్నాను. కాని ప్రయోజనంమాత్రం కనపడలేదు.

మా అబ్బాయి వెంకటకోగి గోపాలరావుకు తొమ్మిదోఏడు రావడంతో, అతని ఉపనయనం చేయకుండా, ఆలస్యం చేయడం ఎంతమాత్రమూ ఉచితంకాదని నాకు తోచింది అందుచ్చేమాసత్రంలోనే ఆగస్టు 19, 1839 నాడు అంగీరస సంవత్సర శ్రావణశుద్ధ దశమి సోమవారంనాడు, ఉపనయనం జరిపాను. ఈ ఉపనయనం జరవడానికి నాకు అప్పే అర్థరూపాయి (సుమారుగా మూడాయాలై రూపాయలం మాత్రమే అప్పుఅయింది)

★

నాతండ్రి, ఈ పుత్రకరదయిత సుబ్బారావుగారు విశ్వావసుసంవత్సర భాద్రపద బహుళ నవమికి సరిఅయిన 1839 అక్టోబరు 1వ తేది ఉదయం 10 గంటలకు ఇహలోకయాత్ర చాలించారు.

—వి గోపాలరావు

★

వెన్నెలకంటి సుబ్బారావుపంతులు మరణించడానికి కొని రోజులపూర్వం సన్యాసాశ్రమ స్వీకారం చేశారని, అందువల్ల వారు తనువుచాలించినతర్వాత కనకమ్మ సత్రంవెక్కనే వారిని సమాధిచేశారనీ బహుకాలం ప్రజలు ఈ సత్యమూ, సమాధివల్ల భక్తిశ్రద్ధలూ, గౌరవాదరాలూ కనబరుస్తూ వచ్చారని శ్రీ ఒంగోలు వెంకటరంగయ్యపంతులుగారు, సుబ్బారావుగారి జీవితయాత్రా చరిత్రకు వ్రాసుకొన్న నోట్సుద్వారా తెలియవస్తున్నది

—అనువాదకుడు

(సమాప్తం)

——



జమీఖ్ రైతు చందా

★

సంవత్సరానికి	రు 25-00
6 మాసములకు	రు 13-00

అంతకు తక్కువకాలం వేయబడదు

చిరునామా 00-5'



శ్రీ క్రిష్ణా ఫైనాన్స్ కార్పొరేషన్

(రిజిష్టర్డ్)

16/33, అత్తితోట అగ్రహారం

ట్రంక్ రోడ్డు – నెల్లూరు-1.

పెనిఫిట్ -కం- సేవింగ్సు స్కీము

17 వ డ్యా ఫలితములు

నెం 837 యం. క్రిష్ణారెడ్డి-కావలి 310-00

నెం 1444 సి. హెచ్. కాలకృష్ణారెడ్డి. కలిమెపాళెం 310-00

నెం 1451 సి. రాధాకృష్ణమూర్తి, నెల్లూరు 310-00

కొండా రామసుబ్బారెడ్డి

మేనేజింగ్ పార్టనర్.

బిల్డింగు అమ్మబడును

నెల్లూరుటవున, బారకాసులోని స్టేటు బ్యాంకు వుండే బిల్డింగు, దాని వెనుక లంగర్‌ఖానా పిలిపోనన్న బిల్డింగ్ వార్డు నెం 18, డోరనె బర్లు 50 మరియు 50/ఎ గల బిల్డింగులు విడివిడిగాగాని మొత్తంగాగాని అమ్మబడును. వివరములకు—

ఈస్టరన్ ఫుట్ వేర్

తిప్పరాజు సత్రం బిల్డింగ్సు

ట్రంక్‌రోడ్డు – నెల్లూరు

తెనాలి ప్రిం. డి. ము. కోర్టులో

ఓ. ఎస్ నెం. 475/75

యినగంటి భూపతిరాయుడు –వాది

1) నక్కా క్రిష్ణయ్య, 2) నక్కా నాగయ్య సాహెన్ తెనాలి, నాజరుపేట –ప్రతివాదులు

ఈ నెంబరులో వాది తరపున కాకట్టు దస్తావేజునుబట్టి దావా దాఖలు చేయగా మీకు నోటీసుసబ్‌సర్వీసుద్వారా పబ్లికేషన్ నిమిత్తం తే 10-3-76 దికి వాయిదా వేసినారు. గనుక ఆజ్ఞాపణలు వున్నవారు సదరు తేదిన పగలు 11 గంటలకు పైకోర్టులో తెలుపుకోవలెను. లేనియెడల యెక్‌పార్టి చేయబడును.

—పాలడుగు సీతారామయ్య చౌదరిగారు వాది అడ్వకేటు.

పొగతోటలో స్థలం అమ్మబడును

డోరు నెం 462 రు గల ఇంటి ఆవరణలోని 50 అంకణముల స్థలం అమ్మబడును

—వివరములకు—

తెర్ వి.ఎన్, హనుమంతరావు

462 పొగతోట – నెల్లూరు

మార్కాపురం డి॥ ము॥ కోర్టులో

ఓ. ఎస్. 112/75 ఐ. ఎ 452/75

గొంట్లా పాండురంగయ్య –పిటీషనరు

గజ్వల్లి దిన్నబసవయ్యశెట్టి-రెస్పాండెంటు

ఈనెంబరు పిటిషనరు వాది ప్రొనోటు బాకి రాబట్టుకొనుటకై చేసిన పైనెంబరు దావా ఐ. ఎ. 452/75 నెంబరు హాల్ అప్లికైన సీ ఆజ్ఞాపణనుబట్టి 26 3-76 తేదికి వాయిదావేసినారు. అదినం ఉదయం 10 గంటలకు పైకోర్టయెదుట హాజరై ఆజ్ఞాపణలు తెలుపగా యెడల పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

—రాళ్ళబండి నరసింహశాస్త్రి వాది అడ్వొకేటు.

మార్కాపురం డి॥ ము॥ కోర్టులో

ఎస్. సి. నెం 203/74

తాళ్ళపల్లి సుబ్బారావు –వాది

పున్నాడ వెంకటేశ్వర్లు, సబ్ ఆఫ్ సుబ్బయ్య, తూర్పు వెంకటాపురం, దర్శి తాలూక. –ప్రతివాది

ఈ నెంబరు వాది సిపై ప్రొనోటుబాకి రాబట్టుకొనుటకు దావా దాఖలుచేసినందున సికేమైనా ఆజ్ఞాపణలున్నయెడల తే 10-3-76 ది వుదయం 11 గంటలకు పైకోర్టుయెదుట హాజరై తెలుపుకొనుటతో సి పరోక్షనుందు తీర్మానించబడును.

—సయ్యద్ యిస్మాయిల్. వాదివరం అడ్వకేటు.

కోవూరు డి॥ ము॥ కోర్టులో

ఇ. పి. 95/74 కె. ఓ ఎస్. 93/68

కేతిరెడ్డి రామిరెడ్డి అండ్ కంపెని రెప్రజెంటెడ్ బై ఇట్స్ పార్టనర్స్ -డి హోల్డర్ మేడా చిన్నారెడ్డి & గ్రైవా –జె. డి లు

జె. డి. ల తాలూకు షెడ్యూలుదాఖలా ఆస్థిని పైకోర్టులో తే 22-3-76 దిన వేలం జరుపబడును.

—షెడ్యూలు—

నెల్లూరు డి॥ డి॥ యిలాకా, ఉల్లూరు సబ్‌రిలో చేసిన కోవూరుతాలూక ఉల్లూరు గ్రామంలో–

1) పట్టానెం 30 సర్వేనెం 1525/ఎ1 విస్తీర్ణము యు 0-91 ట్లు లేక 0-368 హె. మాగాణి. డి. హో. క్రయం రు 1800-00 అమీనా క్రయం రు 2730-00.

2) పట్టా నెం 30, సర్వే నెం 1552 యు 3-86 ట్లు లేక 1-562 హె మాగాణి. డి హో. క్రయం రు 6000-00, అమీనా క్రయం రు 11580-00.

3) పట్టా నెం 68 సర్వేనెం 1525/ఎ2 యు 0-77 ట్లు లేక 0-311 హె. మాగాణి. డి, హో. క్రయం రు 1500-00, అమీనా క్రయంరు 2310-00.

4) పట్టానెం 35, సర్వే నెం 924 యు 3-26 ట్లులో యు 2-06 ట్లు లేక 0-833 హె. మెట్ట

సర్వస్వ అయికుంకు హద్దులు– [తూ] నల్లబ్బ రమణమ్మ భూమి, [ది] రాజపాళెం, ఇనకవల్లిరోడ్డు [ప] నూకంపాటి వెంకటేశ్వరరెడ్డి [ఉ] అన్నదాత మాధవరావు భూమి.

డి. హో. క్రయం రు 1000-00, అమీనా క్రయం రు 2060-00.

—కలికి కోదండరామిరెడ్డి. డి. హో. అడ్వొకేటు

రష్యా

(3వ పేజి కొరవ)

అంచనా అయినట్లుంది. వారి విశ్వాసం ప్రకారం వారు నమ్మకున్నారు.

1942 లో భారతీయ కమ్యూనిస్టుల పాత్రను విమర్శించనక్కరలేదు. 1941 లో అందరికంటె ముందు కమ్యూనిస్టులు బ్రిటిష్‌సామ్రాజ్య విరోధులై, వైళ్ళు నిండినవి. అప్పుడు స్టాలిన్–హిట్లర్ మిత్రులు. వారి మైత్రి ఒప్పందంతోనే రెండవ ప్రపంచ యుద్ధం ఆరంభమైనది. అసలు ఫాసిస్టులతో ఏకపక్షనమూనా సోవియట్ యూనియన్‌లోనే ఉత్పన్నమైనది. వర్గాలను నిర్మూలించడానికి కమ్యూనిస్టులు నియంతృత్వం సాగించారు. వర్గాలను కట్టుబాటు జేసి దేశాన్ని ఏకఛత్రాధిపైన నడిపించే నియంతృత్వాన్ని ఫాసిస్టులు సాగించారు ఐతే ఫాసిస్టులు మహాక్రూరులు. కాత్యవంకారులు. సామ్రాజ్యవాదపు కాతల! వారు క్షంతవ్యులకారు. అందువలన, వారి ధాటి సర్వనాశనమైన తదుపరి లోకకల్యాణమే జరిగింది.

కమ్యూనిస్టుల నిర్మూలనానికి ఫాసిస్టులు పుట్టినవారు. ఫాసిస్టుల నిర్మూలనానికై, అందువలన, సహజంగా కమ్యూనిస్టులు పూనుకున్నారు. మధ్యన, కాసేపు, కాపిటలిస్ట్–ఇంపీరియలిస్టు రాజ్యాల మూగత్వం వలన, ఫాసిస్టులు-కమ్యూనిస్టులు ఏకమైనారు. ఆ సమయంలో, మన స్వాతంత్ర్య సమరం భారతీయ కమ్యూనిస్టులకు పరిచితమైనది. ఆ పిచ్చుట (ఫాసిస్టుం – కమ్యూనిస్టుం సంకుల సమరంలో మునిగినప్పుడు) మన స్వాతంత్ర్య సమరం అదృశ్యమైనది వారి అభిప్రాయంలో అప్పుడు మనం చేయవసింది. ప్రజాయుద్ధం (రష్యన్ ప్రజలను రక్షించే యుద్ధం).

దిసరకు మన స్వాతంత్ర్య సమరయోధుల వీరోచిత పోరాటముల ద్వారా, నేతాజీ ఆజాద్‌హింద్ ఫ్రౌజ్ ద్వారా, నౌకాశక్తిలోని యోధుల తిరుగుబాటు ద్వారా మనకు స్వాత్యం అప్పగించబడినపుడు, అది స్వాత్యమని భారతకమ్యూనిస్టులు విశ్వసించలేదు. అందువలన సాయుధపోరాటం చేశారు. స్వతంత్ర భారతావనికి ఆటుపోక్కశక్తులవైవునుంచి, ఇటు కమ్యూనిస్టుల తిరుగుబాటునుంచి తలవేపనగాయ కలిగింది.

ఈ విధంగా భారతీయ కమ్యూనిస్టుల చర్యలు మనకు కంటకప్రాయమైనప్పటు సోవియట్ రాజ్య నాయకులు వారిని మందలించలేదు, సరియైన మార్గదర్శనం చేయలేదు.

ఇందువలన, సోవియట్ రాజ్య ప్రభావం ఈ దేశంలో సన్నగిల్లినది.

మనకూ-పాక్ సీమకు జరిగిన యుద్ధాన్ని ఆపింది, కాశ్మీరులో మన ప్రియతమ నాయకుడైన శాస్త్రి ప్రాణత్యాగంతో ముడిపడిన సంధి రష్యన్ల ప్రోద్బలంవలన జరిగినా, ఆ సంధిని ఉల్లంఘించినందుకు పాక్ సీమను వారేమీ అనలేకపోయినారు! ఫలితం 1971 సంఘటన. అందులో మాత్రం రష్యన్లు మనకు అండదండలు సమకూర్చినారు. అందరం అందుకై కృతజ్ఞులం. కాబట్టి బహిరంగంగా ప్రశంసించినారు.

అది లగాయతు సోవియట్ యూనియన్ సహాయం అనేక విధాల మనకు లభ్యమవుతూవున్నది. ఇది మందిదేగాని, భారతీయ కమ్యూనిస్టుల ప్రవర్తనను దిద్దేభారం కూడా వారు తమపైవేసుకోవడం న్యాయంకాదు, ధర్మంకాదు, ఉత్తమంకాదు, ఉదితంకాదు, సరసంకాదు.

ఇక ఇప్పుడు సోవియట్ యూనియన్ ప్రాపంచికపాత్ర ఎట్లా వుండబోతుంది?

అమెరికా కొన్ని తప్పటడుగులు వేస్తున్నా, ఆ తప్పులను దిద్దుకొన్నా, అమెరికాతో స్నేహాన్ని రష్యా సాగిస్తుంది

యూరప్‌లోని కమ్యూనిస్టుపార్టీల స్వాతంత్ర్యాన్ని ఆదరిస్తుంది.

ఇండియావంటి రాజ్యాలనుబలపరుస్తుంది.

చైనాతో – ఆల్బేనియాతో మాత్రం దూరం-దూరం!

వ్యవసాయం మీద ఎక్కువగా ధ్యానం లగ్నంజేసి, ఆహారంలో సమృద్ధిని సాధిస్తారు.

వస్తుతకం అమెరికా పిచ్చిపేర్లజేసి (ఉదా: పాక్ వాటి ఆయుధాలిచ్చి, వగైరా) అప్రతిష్ఠపాలైనది రష్యా ప్రతిష్ఠ అధికమై వున్నది.

ఐతే, దాల తాగ్రత్తగా వుంటేగాని, అట్టి అధిక్యత నిల్వదు.

ఇది చరిత్ర నేర్పినపాఠం.

ఇంకొక్కమాట ఔటోసీమపై వాల్గా రాజ్యాలతో కలిసి దండయాత్ర జరిపిన సోవియట్ రాజ్య ప్రవర్తన, మార్షల్ టిటోపై రహస్యంగా ఎటకల సాగించిన చర్యలు క్షంతవ్యంకావు.

అంతేగాక, అభిప్రాయభేదాన్ని గౌరవించే మనస్తత్వం ఇంకా సోవియట్ రాజ్యంలో రాలేదు. కొందరు మేధావులు చెప్పింది తమకు అర్థం కాకపోతే, ఆ మేధావుల పేరులు చెడినవనిదెప్పి పిచ్చాస్పత్రులకు అధికారులు వారిని పంపుతున్నారట. దేశంలో లిబరల్ భావాలుగలవారి సంఖ్య విద్యాధికుల్లో పెరుగుతున్నదని విగిడి ఇది శుభదిక్కుం. దానికిస్వాగతం పల్కి దేశంలో ఒక లిబరల్ ఆలోచనా సరణిని, ఉదరభావ పరంపరను, సహన శీలాన్ని పెంచితే తప్పేమున్నది?

ఇవన్నీ ప్రస్తుతం రష్యా నాయకులు గమనించవలసిన అంశాలు.

అంతరున, ఒక్కమాట చెప్పకుండా ముగించలేము. ఇప్పటికి ప్రపంచంలో జరిగిన మహావిప్లవాలలో-అమెరికన్, ఫ్రెంచి, బ్రిటిష్ దార్శనిక ఉద్యమాలలో – అత్యంత బలవంతమైనది రష్యా విప్లవం. ఆ విప్లవ యోధులకు, ఆ విప్లవనేతలకు ప్రపంచం ఎంతో ఋణపడివున్నది. అందులో సందేహంలేదు. ఇది సర్వదా సంస్మరణీయము.

సంస్మరించిన తదుపరి సోవియట్ రాజ్య చరిత్రను విమర్శనాత్మకంగా, నిర్మాణాత్మకంగా పరిశీలించి, దానిపట్ల మన వైఖరిని తీర్మానించుకోవలెను. ప్రపంచ విప్లవభావాన్ని విస్మరించినందుకు అభినందించము, కాని ఇంపీరియలిజం-కాపిటలిజం – బూర్జువాజాతీయ భావాలతో సమతీనం చేస్తూనే, స్వరాజ్య సమరాలకు దోహదం-చేసే వైఖరిని అభినందిస్తాము.

జాతీయ ప్రభుత్వాలకు సాయపడి పారిశ్రామికంగా అయా సీమలను పటిష్ఠం చేయడం మందిదేగాని, నిమిరీ (సుడాన్) సాదత్ (ఈజిప్టు) అస్సద్ (సిరియా, మున్ముందు?) నేర్పిన పాఠాలున్నవి గదా! ఇది పాత ఆట్-కై-షేక్ పాఠమేగదా!

వ్యవసాయానికి నేడు కావలసింది ఒక నూత్నవిప్లవం. స్కాండినేవియా ఆదర్శం ఇప్పటికి గొప్పది. అంతకంటె ఉత్తమమైనది వుంటే రాసియండి. అటువంటి విప్లవానికై ప్రపంచంలోని శ్రామికశక్తులు-వాటికి తోడైన శక్తులు-కలిసి కృషిచేయవలసివున్నది. అందులో ఇండియా పాత్ర ప్రశంసనీయంగా వుండబోతుంది. సోవియట్ రాజ్యపు భాగస్వామ్యం అందులో ఎంతమాత్రం వుండగలదో చూడవలసియున్నది.

వ్యవసాయానికి మరొక దీపస్తంభం అవసరం. ఛైనా-గాంధీని మించిన జ్యోతి రానున్నది.

ఆ జ్యోతిని కమ్యూనిస్టు ప్రపంచంలో ఎవరూ వెలిగించలేదు. ఎవరైనా వెలిగిస్తే కమ్యూనిస్టులు కలిసి రావచ్చును.

తొందరపాటునల్ల షేగెవారా ఆ అవకాశాన్ని చారవిడుచుకున్నాడు. స్థానిక ఎర్రటి ప్రపంచంలో ఉత్తర ధ్రువమైతే, ఈతడు దక్షిణ ధ్రువం.

ప్రపంచ విప్లవభావాన్ని తుంగల్లో తొక్కి, ప్రపంచ కమ్యూనిస్టుపార్టీని రద్దు జేసి, ఏకదేశంలో ఏకపక్ష నియంతృత్వం ద్వారా సోషలిజాని ర్మాణం కావలెనని సినాదమిచ్చి, క్యూబన్ శత్రుభావానికి సమయమిచ్చివాడు. ఆ కూటంలోని క్రూరాత్ములే ఫాసిస్టులు. ఇందుకు పూర్తిగా వ్యతిరేకం షేగెవారా. క్యూబాలో విప్లవం సఫలం కాగానే, తనకిచ్చిన కీరీటాన్ని కాస్ట్రోకిచ్చి, తాను తక్షణం బయలుదేరి లాటిన్ అమెరికా సీమలలో శ్రామిక విప్లవం కోసం గెరిల్లా పోరాటాలకై బయలుదేరి వెళ్ళి, బొలివియాలో సమసిపోయినాడు. చేతికిచ్చిన రాజ్యాన్ని విసర్జించడంలో మహాత్మాగాంధిని అయన మరిపించినాడు. కాని, తొందరపాటు అపకారం చేసింది. చర్కని మార్గాన్ని అవలంబించినాడుగాని, ఆయోనా రాజ్యపు ఎర్రటి రక్తదాహం అలెండేను మాయమార్చింది.

ఇది క్షంతవ్యంకాదు. ప్రపంచ ప్రజానీకపు విమోచన యోధాగ్రేసరుడెవడో వస్తాడు మానవకులను రక్షిస్తాడు మానవకులతో సహజీవనం చేసేవారికి అట్టి అవకాశంలేదుగాని అట్టి సమయంవస్తే, రష్యనులు తోడ్పడవచ్చును.

కర్ణాగి

(4 వ పేజి కొరవ)

నాడు తమిళనాడులో తక్కువ వ్యవధిలో కోతకువచ్చే వరిరకమును దీనిని ఇప్పుడు పండిస్తూన్న 7 లక్షల ఎకరములకు బదులుగా 1976 వ సంవత్సరములో 10 లేక 12 లక్షల ఎకరములలో పండించబడుతూంది. ఈ పంటను కోస్తాతీరపు డెల్టా ప్రాంతములలో లాభదాయకముగా పండించవచ్చును.

కర్ణాగిరకపు ప్రత్యేకత

నేడుగాదలిన శిక్షనములకు సిరిఎద్దడి వున్నా, 'కాల'వంటి ఇతర రకములకంటె ఎక్కువగా సిరిఎద్దడికి ఈ కర్ణాగిరకము తట్టుకొని మందివంటి నిచ్చినట్లు తేలింది. కాలువలకు నీరు రాకపోవుట, ఆదనులో వర్షములు కురియకపోవుట మొదలైన అననుకూలాంశకూడా తట్టుకొని, ఇతర రకములకంటె 'కర్ణాగి' మందివంటి నిచ్చినట్లు పరిశీలనల ద్వారా తేలింది. ఒకే నేలలో అనేక పంటలను పండించే కార్యక్రమములో తక్కువ వ్యవధిలో కోతకువచ్చే రకముగా 'కర్ణాగి' వరిరకమును లాభదాయకముగా ఉపయోగించవచ్చును.

—[ఐ సి. ఎ. ఆర్.]

కావలిలో– రెసిడెన్షియల్ ప్లాటు

కావలిలో, శేషాచారి అగ్రహారమునందు విన్యస్తమైన, నీరు అన్నిసమకాయములు అన్నిటికి చాలా అందుబాటులోనున్న 220 అంకణముల స్థలము, అందులోని 120 అంకణముల కట్టుబడిగల 6 ఇండ్లు అమ్మబడును.

వివరములకు : అదే అడ్రసులో– **డా. ఎమ్. సీతమ్మాళ్**

20-3-76 నుండి 31-3-76 వరకు

నేరుగాగాని లేక పోస్టుద్వారాగాని అడ్రస్

డా. ఎమ్. సీతమ్మాళ్

33, వెంకటరంగంపిళ్ళెవీధి – ట్రిప్లికేన్ – మద్రాసు-5

మాటకచేరి

(5 వ పేజీ తరువాయి)

రాలా ఆ కాలివారిచేత ఆ తు ల్యుల నన్నాననుందుకొన్న దార్శనిక పురుషుడు సుబ్బారావు.

తర్వాత మద్రాసులో ఈస్టిండియా కంపెనీ ప్రభుత్వపాలనలో ఉన్నతమైన ఉద్యోగంలోచేరి, అనాటి అధికారుల అభిమానానికి పాత్రుడై అందరి తలలో నాలుకమాదిరి వ్యవహరించిన పాలనా దక్షుడాయన. విద్యాసంస్కరణ విషయాలలో నైతేనేమి, న్యాయస్థానానికి సంబంధిన మౌలిక నిర్ణయాలలో నైతేనేమి పరిపాలనా విషయాలలో నైతేనేమి, దాతృత్వంలో నైతేనేమి సుబ్బారావు పేరెన్నిక గన్నవాడు. మద్రాసుస్కూలు బుక్ సొసైటీ సభ్యుడుగా ఆనాటి విద్యావిధానంలో రావలసిన మార్పులనుగూర్చి ప్రభుత్వానికెన్నో సలహాలిచ్చినవాడు. చిన్నపిల్లకాయలు చదివించే చిన్నచిన్న వాచకాలను తెలుగు చేసి ప్రచురించినవాడు. దురదృష్టంకొద్దీ అటువంటి మనీషివ్యక్తి లభ్యంకావడంలేదు. యూరోపియన్ల జీవితంలో అటు కాశీ నుంచి ఇటు రామేశ్వరందాకా పర్యటించిన అనుభవశాలి ఆయన.

ఇంత బహుముఖంగా జీవితంగడిపిన సుబ్బారావు స్వీయచరిత్రనైతే రాసిపెట్టి ఉన్నాడుకాని, తన జీవితకాలంలో దాన్ని ప్రచురించలేదు. ప్రచురించే ఉద్దేశంతో రాసినట్లు అగుపించదుకూడా! వ్రాతప్రతిగా వుండిపోయిన ఆ నూటయిరవైపుటల స్వీయచరిత్ర (A Life Journey of V. Soob row) ఏదోకోర్టు వ్యవహారాలలో దాఖలు చెయ్యబడిందని; దాన్ని ఆయన పెద్దమనుమలు సముద్రకంగా తిరిగి తీసుకొని భద్రపరచారని ఒంగోలు వెంకటరంగయ్యగారు రాశారు.

సుబ్బారావు మరణించిన ముప్పయ్యేళ్ల తర్వాత ఆయన కుమారుడు వెంకటగోపాలరావు 1873లో ఈ స్వీయచరిత్రను మద్రాసు ఫోస్టర్ ప్రెస్సులో అచ్చువేయించాడు. ఈ గోపాలరావు యరగుడిపాటి వెంకటాచలంపంతులుగారి అల్లుడు; రంగనాయకులుపేట దేవస్థానంలోని ముఖమంటపం కట్టించినవాడూ అని వెంకటరంగయ్యగారు పేర్కొన్నారు.

గోపాలరావు ప్రచురించడమైతేచేశాడు కానీ, ప్రచారంలోకి తీసుకరాలేదు! తన "యిష్టమిత్రబంధువులలో గొందరికిని, వారి నభిమానించి యాదరించిన యధికారులకును పంచిపెట్టి" అంతటితో చేతులు కడుక్కొన్నాడు!

వందేళ్ళనాటి ఆ గ్రంథం యిప్పుడు చాలాచాలా అరుదుగామాత్రమే లభ్యమౌతూంది. దాన్ని వెలుగులోకితెచ్చి, తొలిసారిగా తెలుగులోకి తెచ్చినఘనత తెలుగు అకాడమీ స్థాపకులు డాక్టరు లక్కరాజు రమాపతిరావుగారికి దక్కింది. పాఠకుల తరఫున ఆయనకు ధన్యవాదాలు.

ఇక్కడొకమాట చెప్పుకోవాలి. ఈ స్వీయచరిత్రంతా కేవలం ఒక పర్సనల్ డైరీ కాదు. సంఘటనలుపత్రికమోస్తరు వివరించారేగాని, సమకాలీన సంఘటనలను ప్రాధాన్యమిస్తూ విపులంగా వ్యాఖ్యానించుకొంటూ దార్శనిక దృష్టితో సాగలేదు. ఉదాహరణకు — సుబ్బారావుగారు 1822 సెప్టెంబరులో కాశీయాత్రచేస్తూ, గుంటూరులో ఒక సతీసహగమనం చూచారు. రాము పాపయ్య అనే ఆయన చనిపోగా, ఆయన భార్య చితిచెక్కి సహగమనం చేసిన దారుణ దృశ్యాన్ని సుబ్బారావు కళ్ళారా చూచారు. కాని ఆ సంఘటనను గూర్చి స్వీయచరిత్రలో ఒకటి రెండు వాక్యాలతో సరిపెట్టేశారు. దాన్ని మరికొంత విపులీకరించివుంటే, ఆనాటి సాంఘిక పరిస్థితులు, దురాచారాలు మనకళ్ళకు కట్టినట్లుండేవి. అట్లాగే ఆనాటి నెల్లూరుజిల్లా సామాజిక, వ్యవసాయికాది పరిస్థితులు అందులో అట్టే రావులేకపోయింది.

వెన్నెలకంటి సుబ్బారావు 1815 లో నెల్లూరులో కట్టించిన యిల్లు యిప్పటికీ వుంది; ఆయన వారసులూ ఉన్నారు. ట్రంకురోడ్డుకట్టు రాయాజీవీధి మొగదాల, అంజనేయస్వామిగుడి ఎదాళంవున్న మొదటి యిల్లే అది. వి. ఆర్. కాలేజి ఇంగ్లీషు లెక్చరరు, క్రికెట్ క్రీడాభిరాముడు శ్రీ వి యస్. రామచంద్రరావు ఆయన వారసుడు.

' ' '

'కొందరు నెల్లూరి గొప్పవారు' అనేది నలభై అయిదేళ్లనాటి శీర్షిక. 1931 లో, ఆనాటి స్థానిక వారపత్రిక 'సుబోధిని'లో ఒంగోలు వెంకటరంగయ్యగారు ఆశీర్షికను ప్రారంభించి, ఏడెనిమిదిమంది నెల్లూరు ప్రముఖులనుగూర్చి సమగ్రసు చకంగా రాశారు. ఆప్రముఖుల్లో వెన్నెలకంటి సుబ్బారావుగారేగాక, యరగుడిపాటి వెంకటాచలంపంతులు, వేముగంటిబొబ్బయ్య, మౌల్వీ మహమద్ రహమతుల్లా, ఎబ్బి చెంచలరావు, రావుబహదూర్ రేబాల లక్ష్మీనరసారెడ్డి, కళ్యాపపూర్ణ వేదము వేంకటరాయశాస్త్రి, సుంకు నారాయణస్వామిశెట్టి తదితరులున్నారు. తర్వాత, 1933 లో, 1943 లోనూ ఈ వ్యాసాలనే మూడు సంపుటాలుగా విభజించి, పుస్తకరూపంలో తెచ్చారు.

వందా, వందా యాభయ్యేళ్ళనాటి నెల్లూరును ప్రతిబింబించే అపుస్తకం ఇప్పుడంతగా ప్రచారంలోలేదు. దొరుగా లేదన్నా తప్పులేదేమో! వర్తమానసమాజం వంటి అతివు తన గ్రంథాలయాల్లోతప్ప మరెక్కడా లభ్యంకావడంలేదు

మన తాత ముత్తాతలనాటి నెల్లూరు జిల్లా ప్రముఖులను, అనాటి స్థితిగతులను మరొకసారి దర్శించుకొందామనే ఉద్దేశంతో ఆ 'కొందరు నెల్లూరి గొప్పవారు' శీర్షికను ప్రవేశపెట్టదలచుకొన్నాము అంతే, అందులో ఇప్పుడు మేము కొత్తగా చెప్పబోయేదేమీవుండదు. వెంకటరంగయ్యగారు రాసిపెట్టిందాన్నే సంగ్రహంగా మాటల్లో అందించడమే మేము చేయదలచుకొన్నది. దీన్ని అనువాదం అనలేము; అనుసరణ అనుకోవచ్చు లేదా, కొత్త సీసాలో పాతసారా అనుకొన్నా అభ్యంతరం లేదనుకోండి!

ఐతే వేదం వేంకటరాయశాస్త్రి, రావుబహదూర్ రేబాల లక్ష్మీనరసారెడ్డిగార్లను ఆ శీర్షికలో ముచ్చటించుకోవలసిన అవసరం లేదనుకొంటాము. వారినాటికి అందరికీ తెలిసినవారు, ప్రసిద్ధులూ కదా!

పోతే ఇంకా ఎందరో మహానుభావులున్నారు. అసలు ఒంగోలు వెంకటరంగయ్యగార్ని గురించే ఒకవ్యాసం రాయాల్సిన అవసరం ఉందికదా! ఇంకా అనాటి సామాజిక, రాజకీయ, సారస్వతాదిరంగాల్లో ప్రముఖంగా వుండిన వారెందరోవున్నారు. వీలైతే వారందర్నీగురించీ వెంకటరంగయ్యగారి శీర్షిక క్రిందనే ముచ్చటించుకోవాలని ఉంది- మీరు అనుమతిస్తే!

—

విద్యుచ్ఛక్తి

(5 వ పేజీ తరువాయి)

చెప్పుకోవాలి? ఏమిచేయాలి? నాకేకాదు, ఈవిధంగా బుచ్చిప్రాంతంలో అనేకమంది రైతులకు 20 వేలవరకు కూడా అపరాధాలు విధించారట నావలెనే వాళ్ళూ అల్లాడుతున్నారు"

—ఇదీ ఆ రైతు బాబు పిల్లికి చెలగాటం, ఎలుకకు ప్రాణసంకటం అన్నట్లుగావుంది ఈ పరిస్థితి ఈ సీళ్ళ వ్యవహారం చాలకాలంగా అలజడిగానే వుంటున్నది. ఎలక్ట్రిసిటీ దొంగతనంచేసే రైతులున్నారు; సీళ్లు పీకేసి, మీటరుకు కనెక్షను తీసేసి, లెక్కకు రాకుండా విద్యుచ్ఛక్తి వాడుకొనేవారున్నారు. రైతుల్లో దొంగలులేరని, అందరూ దొరలేనని ఎవ్వరూ చెప్పనేరు. దొంగతనం చేసిన వారికి శిక్షించవద్దనికూడా చెప్పము. కాని సాధారణంగా రైతులు నూటికి 99 మంది వుంటారనేది నిర్వివాదమైన విషయం డిపార్టుమెంటు వేసినసీళ్ళు రైతు తీసేసినందువల్లనే పోవు; దీర్ఘకాలం అయినందువల్ల పోవచ్చు, రైతుకు తెలియకుండా పిల్లజల్ల తమాషాకు లాగినదానివల్ల పోవచ్చు; ఎలుకలు గిట్టలు చేసినప్పుడు పోవచ్చు. అదీకాక కొన్నిచోట్ల మీటర్లు షెడ్డు బైట పోలుకు వుంటున్నవి. వాటిని కాపాడడం ఎవరిబాధ్యత ఇంకోముఖ్యమైనసంగతి ప్రతినెల రీడింగు తీసేవారు; సీళ్లు పోయివుంటే, లేక తీసేసివుంటే గమనించి రిపోర్టు చేయవలసిన బాధ్యత రీడింగుతీసే వుద్యోగులమీద లేదా? హెల్పర్లు, లైన్మెన్లే కాదు; జె.ఇ.లు, ఎ.ఇ లు కూడా అప్పుడప్పుడు చూస్తారు; వారు గమనించవలసిన అవసరంలేదా? అదీపోనీండి, ప్రతినెల రీడింగు తీసినట్లే, ప్రతి మూడుమాసాలకో ఆరుమాసాలకో ఒకసారి సీళ్ళు సక్రమంగా వున్నాయా లేదా అని ప్రత్యేకంగా ఎందుకు తనిఖీ చేయించకూడదు? రైతు దొంగతనంచేస్తే, దాన్ని కనుక్కొనేఅవకాశం ప్రతి విద్యుచ్ఛక్తి ఉద్యోగికి వుంటుంది అబాధ్యత నిర్వర్తించనందుకు అతనికెంత అపరాధం వేస్తున్నారు? ఎంత శిక్ష విధిస్తున్నారు?

సీళ్ళు పోయినా, మరొకటి పోయినా రైతు బాధ్యత, విద్యుత్‌శాఖోద్యోగి రీడింగ్ తీసినతర్వాత కాలిందేగాని, మోటారుపెట్టి ఉన్నప్పటినుండి కాదు. ఇది సామాన్య న్యాయం; ఇంగితజ్ఞానమున్న ప్రతిఒక్కడు ఒప్పుకోవలసిన న్యాయం. అదికూడా పోనీండి; రైతు చెల్లించిన బిల్లులు మొత్తం ఉంటాయి; సాగు వివరాలుంటాయి. వాటిని పరిశీలించి, పరిగణనకు తీసుకొని దొంగతనం జరిగివుంటే ఎంత జరిగివుంటుందో మదింపు వేసుకొని, దానినిబట్టి పెనాల్టీ విధించవచ్చు. రైతు సంఘాయిష కూడా విని, దానిపిదప తుది నిర్ణయానికి రావచ్చు. అవేమీలేకుండా అధికారులున్నారుని నిరంకుశంగా వ్యవహరించడం జరుగుతున్నది. దీనివల్ల రైతుల్లో తీవ్రమైన అలజడి కలుగుతున్నది.

అప్పుడప్పుడు మీటర్లు కాలిపోతుంటాయి. ఎందుకు కాలిపోతాయో ఏమో రైతుకేమితెలుసు? వోల్టేజి హెచ్చుతగ్గుల వల్లనో, లేక మరేకారణంవల్లనో కాలిపోవచ్చుగదా! దానికికూడా రైతుల వద్ద పెనాల్టీలు వసూలుచేస్తున్నారు.

ఈవిధంగా విద్యుచ్ఛక్తిశాఖతో రైతులు హింసపడిపోతున్నారు; విసిగి వేసారిపోతున్నారు; మోటార్లుతీసిపారేద్దామా అనే విరక్తి భావానికివస్తున్నారు. దేశంలో సామ్యంగా చేస్తే ఒకరకం; కరంటుకొరత ఎక్కువవుతున్నది. ఇది అటకట్టుబడకుంటే వ్యవసాయానికి రైతులు విద్యుత్తును వాడుకోలేరు. ఈ బాధతో, కొందరితో ఒక రాయి అరవంగా పండించుకోవడంకంటే, కాలువనీటితో ఒక్కపంట పండించుకొని నిర్విచారంగా కూర్చోవడం మేలనిపిస్తుంది

14 తేదీ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నెల్లూరు రావచ్చునంటున్నారు. వారు ప్రజలమనిషి; ప్రజల కష్టాలు, బాధలు గ్రహించగలిగిన మనిషి. వారిని సత్వరం తీర్చే సహృదయంగల మనిషి 14 తేదీ అయనరాక ఖాయమైతే, విద్యుత్ విని యోగదారులు తేలికవేలమంది వచ్చి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చెప్పుకోవచ్చు. అన్యాయంగా విధింపబడుతున్న అపరాధాలను గూర్చి నివేదించుకోవచ్చు. అధికసంఖ్యలో రైతులు వారిని కలుసుకోగలిగితే, వారు తప్పకసహాయపడగలరని, రైతులకష్టాలు తీర్చగలరని మా విశ్వాసం

—

బాలాజీనగర్

(5వ పేజీ తరువాయి)

పనరణ జరిగిన తర్వాత స్వాధీనం చేసుకుంటామని స్పెషల్ ఆఫీసరుగారు చెప్పారు. అది ఏనాటికిజరిగేను! కలెక్టరుగారో, లేక మునిసిపాలిటీల మంత్రిగారో ఒకసారిచూస్తే స్పెషల్ పవర్సుతో ఈ ప్రాంతాన్ని వెంటనే మునిసిపాలిటీలో కలిపేస్తారని మా అభిప్రాయం మునిసిపాలిటీలో కలిపిన వెంటనే అన్ని సౌకర్యాలు వస్తాయా? అని ప్రశ్నించేవారున్నారు. రామమూర్తినగర్, శ్రీనివాస అగ్రహారం, వెంకటరామపురం, వేమ్సు గార్డెన్, లక్ష్మీపురం మొదలైన ఎరియాలు ఇరవైఏళ్ళ యువతల కలిసిన ప్రదేశాలను పోనీండి: మునిసిపాలిటీలో భాగమైనవాటిలో అర్థశతాబ్ది కాలమున్న పాతతోటలలో ఈ నాటికి డ్రైయినేజిలేదు కదా! పన్నులు పెరగడం, సౌకర్యాలు పెరగకపోవడం తప్ప మునిసిపాలిటీవల్ల మరే ప్రయోజనమూలేదని అధికసంఖ్యాకుల అభిప్రాయం. కాని మునిసిపాలిటీలకు నాగేశ్వరరావుగారివంటి కమీషనర్లుకూడా వస్తుంటారని, టవున్ను ముగ్గురు బాగుచేస్తుంటారనే విషయాన్ని కూడా మనం గమనించాలి.

ఆ వివాదం పోనీండి బాలాజీనగర్ వాసులు తమకు ప్రత్యేక పంచాయితీని కోరుకున్నారు. ఎనిమిది పదివేల జనాభా వుంటుంది. అందరూ విద్యావంతులు, మునిసిపాలిటీలో చేర్చకపోయేమాటు, దీనికి ప్రత్యేక పంచాయితీ ప్రసాదించవచ్చు. విద్యావంతుల పంచాయితీ ఏ విధంగా వుండబోతుందో చూడవచ్చు జిల్లా పంచాయితీ ఆఫీసరుగారు ఎందుకు సిఫారసు చేయకూడదు?

ఏమైనా బాలాజీనగర్ ఈ దుర్భర పరిస్థితుల్లో పొద్దాక్యంగా మాత్రం వుండకూడదు. అది నెల్లూరుకే నామోషీ!

—

యేలం తేదీ మారింది

కోవూరు తాలూకా, పడ్వేరుమండా, బుచ్చిరెడ్డిపాళెం గ్రామములో శ్రీ కోదండరామస్వామి దేవస్థానం తాలూకు సర్వేనెం 255 బి అండ్ డి, 1015 నెంబర్లలో యిండ్లనివేశనం. ఖాళీస్థలము భూముల విక్రయమును 20-2-76 తేది "జమీన్‌రైతు" పత్రిక 12 పేజీలో ప్రకటించబడిన ప్రకారం 2-3-1976 తేదిన యేలములు జరుపుటకు వీలుగానందున సదరు విక్రయ యేలములు తే 15-3-1976 ది సోమవారం ఉదయం 9-30 గంటలనుండి బుచ్చిరెడ్డిపాళెం గ్రామములో సదరు భూమువద్ద లోగా ప్రకటించిన షరతులకు లోబడి జరుపబడునని ప్రకటించుచున్నాము.

దొడ్ల ముద్దుకృష్ణారెడ్డి

వంశపారంపర్యపు మేనేజింగ్ ధర్మకర్త.

Statement about ownership and other particulars about Newspaper.

THE ZAMIN RYOT
(Telugu Weekly)
NELLORE (A. P.)
(Form IV)
(See Rule 8)

1. Place of Publication:
   170, Tipparajuvari St.
   Nellore (A. P.)
2. Periodicity of Publication:
   Weekly
3. Printer's Name:
   Nationality & Address:
   N. Sree Ramamurthy,
   Indian,
   170, Tipparajuvari St:
   Nellore (A. P.)
4. Publisher's Name:
   Nationality & Address:
   N. Sree Ramamurthy,
   Indian
   170, Tipparajuvari St,
   Nellore (A. P.)
5. Editor's Name:
   Nationality & Address;
   N. Sree Ramamurthy,
   Indian,
   170, Tipparajuvari St.
   Nellore (A. P.)
6. Names and address of individuals who own the Newspaper:
   Zamin Ryot (Trust)
   consisting of five members
1. Sri Marupuru Pitchi Reddy
   President
   Zamin Ryot Blgs, Nellore.
2. Sri Thoopili Parthasarathy,
   Secretary,
   Zamin Ryot Blgs, Nellore.

MEMBERS

3. Sri N. Sree Ramamurthy,
   Zamin Ryot Blgs, Nellore
4. Sri P. V. Ramana Reddy,
   Advocate,
   Kasturidevi Nagar, Nellore
5. Sri Yeddula Venkata Reddy
   Kundam P. O. Gudur s. o.
   Nellore Dt.

I, N. Sree Ramamurthy, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

—N. Sree Ramamurthy,
Publisher

WANTED

LADY REPRESENTATIVES

నెల్లూరుపట్టణములో ఇంటింటా తిరిగి కాస్మెటిక్స్ అర్డరు సంపాదించుటకు యువతులు కావలెను వెంటనే సంప్రదించండి.

PAPA AGENCIES
22-441, Potters St.
Big bazaar,
NELLORE.

కాకినాడ | వ అడిషనల్
డి. ము కోర్టులో
ఒ. యస్ నెం. 898/75

[illegible]

జిల్లావార్తలు

కలువాయి
గృహదహనంలో శిక్ష

రాపూరు తాలూకా కలువాయి సమీపాన వున్న పెన్నబద్వేలులో గతసంవత్సరం సెప్టెంబరు 21 తేదీ అర్థరాత్రిసమయంలో గ్రామమునసబు బింబం మునెలవనాయుడు ఇల్లు దగ్ధమై భస్మీపటలం అయింది. ప్రాంతగాదాల్లో ఏర్పడిన కక్షతో అదే గ్రామానికి చెందిన బింబం వెంకటసుబ్బయ్య అపని చేశాడని పోలీసు కేసుపెట్టింది.

ఆనేరాన్ని నెల్లూరు అసిస్టెంట్ సెషన్సు జడ్జి శ్రీ అబ్దుల్ ఖాన్ విచారించి ముద్దాయికి రెండేళ్ళ శిక్ష విధిస్తూ 1 తేదీ తీర్పు యిచ్చారు.

ఇందులో ప్రాసిక్యూషన్ పక్షం గా అడిషనల్ పి. పి. శ్రీ పి. వెంకటరత్నం, ముద్దాయితరఫున శ్రీ సి. వరాంకశరావు వాదించారు.

కోవూరు లారీ ప్రమాదం-యజమాని దుర్మరణం!

కోవూరులో తిక్కవరపు కృష్ణా రెడ్డి (44) అనే రైసుమిల్లు యజమాని 1 తేదీ ఉదయం తన మిల్లువద్దనే, తన లారీ క్రిందపడి దుర్మరణం పాలయ్యాడు!

సరుకు నింపడానికి లారీని మిల్లుముందు వుంచినారట. వెనుక తలుపు తీసిపెట్టారట. చక్రాలక్రింద పెట్టిన రాళ్ళు తీసేసరికి, లారీ వెనక్కు దొర్లుకొనివచ్చి కృష్ణారెడ్డిని గోడకు గుద్ది, పొట్టనపెట్టుకుంది. అతను ఆమర్నాడు నెల్లూరు పెద్దాసుపత్రిలో మరణించాడు

మృత్యువు ఏరూపంలో ఎప్పుడు వచ్చి లేవుకపోతుందో ఎవరికీ తెలియదుకదా! 'విచిత్రమైనది విధి నడక'!

విద్యానగర్‌లో వైస్‌ఛాన్సలర్

వెంకటేశ్వర యూనివర్సిటీ కొత్త వైస్ ఛాన్సలర్ ప్రొఫెసరు కొత్త సచ్చిదానంద మూర్తిగారు 2 తేదీ విద్యానగర్ ఎన్. బి. కె. ఆర్. కాలేజి వార్షికోత్సవంలో పాల్గొన్నారు. శ్రీహరికోట షార్ ప్రాజెక్టాఫీసరు డాక్టర్ వై. జనార్దనరావు సభను అధ్యక్షించారు.

కలకాలం నిలిచిపోయే విద్యాసంస్థలను స్థాపించడంలో బాలకృష్ణారెడ్డిగారు 'అల్ బర్ట్ ష్విట్జరు'ను గుర్తుతెస్తున్నారని సచ్చిదానందమూర్తిగారు ప్రశంసించారు. చదువుల కోసం పల్లెలనుంచి పట్టణాలకు వలస పోవడం మంచిదికాదని; గ్రామీణప్రాంతాల్లోని విద్యాలయాలు ఆధునిక విద్యావసతులను సమృద్ధిగా కల్పించాలని ఆయన న్నారు.

యూనివర్సిటీల్లో ఉన్నతవిద్య నభ్యసించే వారికి పట్టభద్రస్థాయిలో మంచి పునాదులేర్పడేవిధంగా బోధనాపద్ధతులను పటిష్ఠం చెయ్యాలని; విశ్వవిద్యాలయాలతో సరిసమానంగా అనుబంధ కళాశాలల విద్యాబోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని; అనుబంధ కళాశాలల విద్యా సమస్యలను పరిశీలించడానికొక ప్రత్యేక సంఘం ఏర్పాటు కాబోతుందని; జిల్లాస్థాయిలో కూడా అధ్యాపకుల, విద్యార్థుల, యాజమాన్యాల ప్రతినిధులతో సంఘాలేర్పడబోతున్నాయని ఆయనన్నారు.

పిహెచ్. డి. పరిశోధనలను సూర్చి చెప్తూ, ఎం. ఏ. కి పిహెచ్. డి. కి మధ్య మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ (ఎం. ఫిల్) అనే కొత్త కోర్సును పై సంవత్సరం నుంచి ప్రారంభించబోతున్నామన్నారు. అనుబంధకళాశాలల్లోని అధ్యాపకులు ఉత్సాహవంతులైన విద్యార్థులను 'గైడ్' చేసే అవకాశాలు కూడా కల్పిస్తున్నామన్నారు.

శ్రీ జనార్దనరెడ్డి స్వాగతిస్తూ-అందరూ మరచిపోయిన పి. జి. సెంటరును మళ్ళీ జ్ఞాపకంచేశారు; నెల్లూరుజిల్లా సముద్రతీర ప్రాంతంగనుక ఫిష్‌టెక్నాలజీ వంటి కొత్త కోర్సులు; శ్రీహరికోట రాకెట్ కేంద్రం చేరువలో వున్న దువల్ల స్పేస్ టెక్నాలజీకి సంబంధించిన కోర్సులు పెట్టడానికెక్కువ అవకాశం వుందని; జిల్లాకు పి జి సెంటరు విద్యానగరుకు పి జి కోర్సులు రావడానికి వైస్‌ఛాన్సలర్ సహాయం చెయ్యాలని కోరారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసరు శ్రీ ఇల్చూరు రామకృష్ణారావు - దేశంతో పాటు వాకాడు సంస్థలూ పెరుగుతున్నాయి; విద్యాలయాలకు ఇది ఆదర్శప్రాయమైన సంస్థ అన్నారు.

సచ్చిదానందమూర్తిగార్ని బాలకృష్ణారెడ్డిగారు శాలువాతో సన్మానించారు. ప్రిన్సిపాల్ శ్రీ డి. బాలకృష్ణారెడ్డి వందనాలు చెల్లించారు.

ఇందుకూరుపేట ఫాక్ట్ సదస్సు

నెల్లూరు ఫాక్ట్ ఎరువుల కంపెనీ వారు 26 తేది ఇందుకూరుపేట సమితి జగదేవిపేటలో వ్యవసాయశాఖ డెప్యూటి డైరెక్టరు శ్రీ బి. కోటీశ్వరరావు అధ్యక్షతన రైతు సదస్సు నిర్వహించారు.

జగదేవిపేట రైతు శ్రీ జక్కా ర గారెడ్డి స్వాగతిస్తూ, నెల్లూరుజిల్లా రైతాంగానికి 'ఫాక్ట్' చేసిన మేలును చెప్పి, కాంప్లెక్సు ఎరువుల ధర తగ్గిస్తేనే రైతులు విరివిగా ఎరువులు వాడగలరన్నారు.

ఫాక్టు కంపెనీ ప్రతినిధి శ్రీ పి. బి. మధుసూదనరావు-రైతులు కేవలం నత్రజని సంబంధమైన ఎరువులనే ఉపయోగించి, కాంప్లెక్సు ఎరువులను తగ్గించడంవల్ల వెంటనే ఏ మార్పూ కనబడకపోయినా, దాని ప్రభావం ముందుముందు బాగా వుంటుందని; కాంప్లెక్సు ఎరువుల ధర అందుబాటు కానందువల్ల ఇప్పుడంత విరివిగా వాడకపోయినా, ఇదివరలో వాడుతుండినదాంట్లో సగమైనా వాడడం రైతులకు లాభదాయకమని; నెల్లూరుజిల్లా భూములలో నత్రజనితోపాటు భాస్వరంకుడా బాగా లోపించిందని అన్నారు

అసిస్టెంటు అగ్రానమిస్టు శ్రీ రాఘవులు, ప్లాంట్ పేథాలజిస్టు శ్రీ వెంకటరావు వరిచీడపీడలనుగురించి చెప్పారు. సదస్సులో రైతులుకూడా పాల్గొని తమ అనుభవాలను వివరించారు.

కోటసమితి పొదుపు

పొదుపులో కోట సమితి సిబ్బంది మంచి పేరు తెచ్చుకొన్నది. సమితికార్యాలయోద్యోగులు, టీచర్లు-మొత్తం 334 మంది-నేషనల్ సేవింగ్సు స్కీములోచేరి రు 61,000 లు పొదుపు చేశారట. ఇది రికార్డు; అందువల్ల సమితి కార్యాలయాన్ని 'బచ్చత్ ఆఫీసు' (అంటే ఏమిటో!) గా ప్రకటించారు.

నేషనల్ సేవింగ్సు స్కీము డెప్యూటీ రీజినల్ డైరెక్టరు శ్రీ సి భుజంగరావు 29 తేది కోటకు వచ్చారు; సభలో సమితి సిబ్బందిని, జిల్లా పొదుపు అధికారి శ్రీ ఎ. సత్యనారాయణరావును అభినందించారు.

గూడూరు తాసిల్దారు శ్రీ బి. పార్థసారథి తన ఆఫీసులో పనిచేసే సిబ్బంది అంతాకూడా నేషనల్ సేవింగ్సు స్కీములో చేరి, 60 వేలు పొదుపు చేశారని తెలియ చేశారు.

గూడూరులో వేణుమాధవ్

సంవత్సరానికొకసారి నాటక పోటీలు, ఇటీవల అడపాదడపా సాహిత్యసభలు జరుపుతున్న గూడూరు సంస్కృతి సమ్మేళనంవారు ఇకమీదట నెలనెలా సభలు పెట్టదలచారట. అందుకు నాందీగా 24తేది ఆంధ్రమహిళామండలి ఆవరణలో ఎమ్మెల్సీ శ్రీ నేరెళ్ళ వేణుమాధవ్ ధ్వన్యనుకరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేణుమాధవ్ మిమిక్రీని గురించి ప్రత్యేకంగా చెప్పాల్నా? ప్రేక్షకుల్ని 'థ్రిల్' చేసేసింది!

వేణుమాధవ్ కిమ్మరుకు, గూడూరియుడు శ్రీ అద్దంకి సుబ్రహ్మణ్యం ప్రారంభంలో కాసేపు మిమిక్రీచేసి, సభవు అభినందనలు పొందారు.

సంస్కృతి సమ్మేళనం కార్యదర్శి శ్రీ ఎస్. చంద్రశేఖర్ నివేదిక చదివారు; అధ్యక్షుడు శ్రీ అల్లూరు ఆదిశేషారెడ్డి, డాక్టర్ సి. ఆర్. రెడ్డి, డాక్టరు వై. కె. ప్రభాకరరెడ్డి సంస్కృతి సమ్మేళనం కార్యక్రమాలు విజయవంతం చేయాల్సిందిగా అభ్యర్థించారు.

బస్సులు రాని బుచ్చిబస్టాండు!

బుచ్చిలో పోయిననెలలో కొత్తబస్టాండు ఏర్పడింది; ప్రారంభోత్సవంకూడా జరిగింది.

కాని ఆ కొత్త బస్టాండుకు బుచ్చి నైట్ హాల్టు బస్సులమాత్రం వచ్చిపోతున్నాయట. ఇతర ఆర్. టి. సి, ప్రయివేటు బస్సులు ఆ దాయలకే రావడంలేదట. ప్రయాణీకులు వేచివేచి విసిగిపోతున్నారట.

బస్టాండు కట్టిందెందుకు? అలంకారానికా? మెయిన్ రోడ్డులో వచ్చేపోయే బస్సులన్నీ ఈ కొత్త బస్టాండుకు విధిగా రావాలని ఆర్. టి. ఓ. గారొక తాఖీదు పంపకూడదా?

హైదరాబాదు లేఖ
(మొదటిపేజీ తరువాయి)

అయినా రాజ్యసభ సభ్యత్వం పొందడానికి తగినవారు, తమకు అవకాశం రావాలనుకొనేవారు కొందరున్నారు. వారిలో ఆచార్యరంగా ఒకరు. అయన రాజకీయ జీవితం, దొరవ లెక్కలోనికి తీసుకుంటే శతవిధాలా ఆయన రాజ్యసభ సభ్యత్వానికి అర్హుడు ఈనాడు ప్రధాని ఇందిరాగాంధి నాయకత్వాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నారు జిల్లా రాజకీయ నాయకులు అడ్డు పడకపోతే అగ్రనాయకులకుకూడా అభ్యంతరం ఉండకూడదు. ఆయన యీనాడు ఢిల్లీ వారికి దగ్గరగానే ఉన్నారుకూడా. ఏమౌతుందో చూడాలి?

రెడ్డిేతరు అవుతున్నవారిలో వి. బి. రాజు అభ్యర్థిత్వం కాయంకదా! ఒక స్త్రీకి యీసారి స్థానం ఇవ్వాలంటే మాజీ మంత్రిణి రోడామిస్త్రీకి లభ్యంకావచ్చు. రెండేళ్ళ క్రిందటే రావల్సింది. ముఖ్యమంత్రికికూడా అభ్యంతరంలేదు. పైగా మైనారిటీవర్గమైన పార్శీలకు ఇచ్చినట్లు కూడా అవుతుంది.

వెనిగళ్ళను మళ్ళీ కాసుబ్రహ్మానందరెడ్డి వచ్చేస్తారంటారు. కేంద్రనాయకులలో కాసుమాటకు ఎంత విలువవుంటుందో తెలుసుకోవడానికి దీనిని గీటురాయిగా తీసుకోవడం పొరబాటు కాగలదు. బ్రహ్మానందరెడ్డి రాజకీయపుపెత్తులో మనుషు అని మర్చిపోకూడదు.

మిగిలిన ప్రసాద్, శ్రీనివాసరావులలో శ్రీనివాసరావు విషయం చూడవచ్చు. ఎందుకంటే కమ్యూనిస్టు సభ్యులు పట్టునుని పదిమందితేరు పృథక్కించి ముప్పైమందిని పట్టడం కష్టం - ముఖ్యమంత్రి కావాలనుకుంటే తప్ప

కాని రాజకీయవర్గాలలో వినబడుతున్న పేరు-కమ్యూనిస్టు కార్యదర్శి చంద్రరాజేశ్వరరావు ఆరో అభ్యర్థి కావచ్చునని. కాంగ్రెసుకుగల అదనపుఓట్లు ఆయనకు యీనాటి రాజకీయపరిస్థితులలో యివ్వడానికి కాంగ్రెసు అంగీకరించవచ్చు నిజానికి రాజకీయంగా నిజాయితీపరుడైననాయకుడు పార్టీకి నిస్వార్థసేవచేసినవ్యక్తి చండ్ర.

కృష్ణను కాదంటే కొత్త హరిజనఅభ్యర్థి కోసంకూడా వెతుక్కోవాలి ఏదిఏమైనా గుసగుసలు కూడా వినబడకుండా వాటికి అవకాశంలేదు ఈనాటి పెద్దిరెడ్డి ముఖ్యమంత్రి ఏదంటే అదే సాగుతుంది; ఆయన సాగించుకుంటారు. కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఏదంటే ముఖ్యమంత్రి అదే అంటారు. అందుచేత అందరికళ్ళూ ఢిల్లీవైపే వున్నాయి. స్పెక్యులేషన్ అనవసరం. ఆరుగురులో ముగ్గురయినా కొత్తవారు రావచ్చునంటారు. చూడాం! అభ్యర్థులు ఎవరైనా గెలవడం ఖాయం.

Plans Estimates & Supervision

సినిమాహాళ్ళు, ఫ్యాక్టరీలు, హోటళ్ళు, షాపింగ్ సెంటర్లు అన్నివిధములయిన బిల్డింగుల ప్లానులు, ఎస్టిమేట్లు సూపర్‌విజన్ కొరకు 16 సంవత్సరముల అనుభవముగల ఇంజనీర్‌ను సంప్రతించండి.

B Mallikarjun, B. E., M. I. E., A. M. I., Struct Engg
RAVICHANDRA CONSULTANTS
Architects, Engineers & Valuers
15/43 Brindavan Phone 1723
(Near Ramachandra Reddy Hospital) Nellore.

అట్టడుగు గుజ్జు?

కాదు.. దాన్ని గుడ్డు గుజ్జు అనండి.

అది "ప్రీతి" గుడ్డు గుజ్జు.

ప్రఖ్యాతిగాంచినవారి సరికొత్త రత్నం.

TGL

మీ కోళ్ళకు సరైన ఆహారం

సత్ఫలితాన్నిచ్చే ఆహారం

తక్షణమే వాడకానికి పూనుకోండి!

PREETI Egg Mash

తయారీదార్లు

టి. జి. లక్ష్మయ్యశెట్టి అండ్ సన్సు

టి. జి. యల్. రోడ్డు - ఆదోని 518301.

వ్యాపారసంబంధ వివరాలకు వెంటనే పై వారితో సంప్రదించండి.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot, Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)